



# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 201, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శనివారం - 12 - అక్టోబర్ - 2024, వెల రూ.2/-

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ



గ్రామస్థాయిలో చైర్మన్‌గా సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి

మున్సిపాలిటీలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పోరేటర్

కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్

**హైదరాబాద్ :** పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. గ్రామస్థాయిలో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి, మున్సిపాలిటీ స్థాయిలో కౌన్సిలర్ లేదా కార్పోరేటర్ చైర్మన్‌గా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని

## 5వేల స్కూళ్లు మూసేశారు..
## కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టాం
- రాష్ట్రంలో 21 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు కల్పించాం
- పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిన కేసీఆర్
- తాము 90 రోజుల్లోనే 30వేల మందికి ఉద్యోగాలిచ్చాం

**హైదరాబాద్ :** తండాలు, మారుమూల పల్లెలు, బస్తీల్లో నివసించే నిరుపేదలకు మంచి వైద్యం, నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఒక ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మించాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుపేదలను విద్యకు దూరం చేయకూడదన్న ఆలోచనతో చాలా మంది మేధావులు, సామాజిక తత్వవేత్తలతో చర్చించిన తర్వాత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు.

వివరాలు 2లో..



## ఏపీకి నిధులు..
## తెలంగాణకు గుండు సున్నా



కేంద్రంపై హరీశ్ ఫైర్

గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ. 100 కోట్లు ఇచ్చారన్న హరీశ్

కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు ఇచ్చారని వ్యాఖ్య


తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపాటు

## డీఎస్పీగా మహ్మద్ సిరాజ్



- నియామక పత్రాన్ని అందించిన డీజీపీ జితేందర్
- ప్రభుత్వం, పోలీస్ శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు
- టీ20 వరల్డ్ కప్ అనంతరం సిరాజ్‌కు ఇంటి స్థలం, ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం


**హైదరాబాద్ :** టీ20 ప్రపంచ కప్ సాధించిన భారత జట్టులో భాగమైన క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌కు




## బంగ్లాదేశ్‌లో షాకింగ్ ఘటన..
## ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చిన కాళీ మాత కిరీటం చోరీ


- జెషోరేశ్వరి ఆలయానికి 2021లో మోదీ బహుమతిగా ఇచ్చిన కిరీటం అపహరణ
- పారిశుద్ధ్య సిబ్బంది గుర్తింపులో వెలుగులోకి
- భారత పురాణాల ప్రకారం జెషోరేశ్వరి ఆలయానికి విశిష్ట ప్రాధాన్యత

వివరాలు 2లో..



టాటా ట్రస్ట్ చైర్మన్‌గా రతన్ టాటా సోదరుడు

## నోయెల్ టాటా నియామకం



- టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయెల్ టాటాకు ఆమోదం తెలిపిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు
- రతన్ టాటా సవతి తల్లి కొడుకే నోయెల్ టాటా
- 2000 ఆరంభంలో కంపెనీలోకి అడుగు

**న్యూఢిల్లీ, :** నాటి నుంచి కంపెనీ ఎదుగుదలకు విశేషంగా కృషి చేస్తున్న నోయెల్ టాటా రతన్ టాటా మరణం తర్వాత టాటా గ్రూపు నిర్వహణకు సంబంధించి కీలక పరిణామం

## పిఠాపురం అభివృద్ధికి టాప్ గేర్ వేసిన పవన్ కళ్యాణ్!

పిఠాపురం ప్రజల కోసం పవన్ కీలక నిర్ణయం

పిఠాపురంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు

**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు

వివరాలు 2లో..










తిరుమల శ్రీవారి చక్రస్నానానికి

## ఘనంగా ఏర్పాట్లు



- నేటితో ముగియనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- చక్రస్నానానికి భక్తులు వేలాదిగా తరలివస్తారని అంచనా
- 40 వేల సిబ్బంది సేవలు ఉపయోగించుకుంటామన్న టీటీడీ ఈవో

నేటి శుభోదయ
తెలుగు దినపత్రిక
శనివారం - 12 - అక్టోబర్- 2024

# ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

మొదటి పేజి తరువాయి

పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారని పేర్కొంది. ఈ కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనుంది. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

# ఏపీకి నిధులు.. తెలంగాణకు గుండు సున్నా

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మరోసారి గుండు సున్నా ఇచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాల కోసం ఏపీకి కేంద్రం రూ. 100 కోట్ల నిధులు ఇచ్చిందని... తెలంగాణకు మాత్రం గుండు సున్నా ఇచ్చిందని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా... ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు వచ్చింది సున్నా అని... ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరయ్యాయని వ్యాఖ్యానించారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని తాము జరగనిచ్చే వాళ్లం కాదని అన్నారు. మరోసారి తెలంగాణను పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. ఈ పక్షపాత ధోరణి ఎందుకని అడిగారు. ఇతర రాష్ట్రాలతో సమాన వాటాను తెలంగాణ డిమాండ్ చేస్తోందని చెప్పారు.

# డీఎస్పీగా మహ్మద్ సిరాజ్

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** టీ20 ప్రపంచ కప్ సాధించిన భారత జట్టులో భాగమైన క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టు నెలలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 78లో 600 చదరపు గజాల స్థలాన్ని సిరాజ్‌కు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తాజాగా శుక్రవారం మహ్మద్ సిరాజ్‌కు డీఎస్పీ పోస్టు కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ జితేందర్.. సిరాజ్‌కు డీఎస్పీ నియామక పత్రాలు అందజేశారు. దీంతో సిరాజ్ డీఎస్పీగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖకు సిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహ్మద్ సిరాజ్ వెంట ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, టీజీఎంఆర్ఈఐఎస్ అధ్యక్షుడు మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ ఉన్నారు. కాగా, అంతర్జాతీయ క్రికెట్‌లో భారత దేశానికి, మన తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు, గౌరవాన్ని తెచ్చాడంటూ మొహమ్మద్ సిరాజ్‌ను సీఎం రేవంత్ అభినందించారు. టీ20 వరల్డ్ కప్‌ను గెలిచిన అనంతరం హైదరాబాద్‌కు చేరిన సిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సిరాజ్‌ను సీఎం ఘనంగా సన్మానించారు. సిరాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడని, అందుకే ఈ రోజు అత్యున్నత స్థాయి క్రికెటర్లలో ఒకడిగా పేరు సంపాదించాడని సీఎం రేవంత్ కొనియాడారు. టీమిండియాలో ఏడేళ్లు సేవలు అందిస్తుండటమేగాక, ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టీమిండియా గెలుపు బృందంలో సిరాజ్ ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టిన సిరాజ్‌కు హైదరాబాద్‌లో క్రికెట్ అభిమానులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిరాజ్‌ను సన్మానించడంతోపాటు నజరానాలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి మహమ్మద్ సిరాజ్ తన ప్రగాఢమైన అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్, ఫహీముద్దీన్ ఖురేషీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా క్రీడాకారుల అభివృద్ధికి స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే దార్శనికతను ప్రస్తావిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రికి ఉన్న అంకితభావాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి రేవంత్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సదుపాయాలను ఏకీకృతం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కూడా వారు గుర్తించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీ స్థాపనకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.

## బంగ్లాదేశ్‌లో షాకింగ్ ఘటన..

## ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చిన కాళీ మాత కిరీటం చోరీ




మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** బంగ్లాదేశ్‌లో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. సత్‌ఖిరాలోని జెషోరేశ్వరి ఆలయానికి మార్చి 2021లో భారత ప్రధాని నరేంద్ర మోదీ కానుకగా ఇచ్చిన కాళీ దేవి కిరీటం చోరీకి గురైంది. గురువారం మధ్యాహ్నం ఆలయ పూజారి పూజలు ముగించుకుని వెళ్లిన తర్వాత ఈ చోరీ జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది క్లీనింగ్ చేస్తున్న సమయంలో కిరీటం తప్పిపోయినట్లుగా గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆలయాన్ని తరతరాలుగా చూసుకుంటున్న కుటుంబానికి చెందిన జ్యోతి ఛటోపాధ్యాయ మాట్లాడుతూ.. ఈ కిరీటాన్ని వెండితో తయారు చేశారని, బంగారు పూత పూసినట్లు ఆమె వివరించారు. ఈ కిరీటం సాంస్కృతికంగా, మతపరంగా ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. కాగా 2021లో తన పర్యటనలో ప్రధాని మోదీ ఈ కిరీటాన్ని ఆలయానికి బహుమతిగా బహూకరించారు. బహుళ ప్రయోజనాల కోసం ఆలయం వద్ద భారత్ ఒక కమ్యూనిటీ హాల్‌ను నిర్మిస్తుందని ప్రధాని మోదీ తన పర్యటనలో హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలకు సామాజిక, మతపరమైన, విద్యా కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. తుపానుల వంటి విపత్తుల సమయాల్లో కూడా అందరికీ ఆశ్రయం కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆలయానికి విశిష్ట ప్రాధాన్యత

కాగా హిందూ పురాణాల ప్రకారం.. భారతదేశంతో పాటు పొరుగు దేశాలలో విస్తరించి ఉన్న 51 శక్తి పీఠాలలో జెషోరేశ్వరి ఆలయం ఒకటిగా ఉంది. ఈ ఆలయాన్ని 12వ శతాబ్దం చివరి భాగంలో అనారి అనే బ్రాహ్మణుడు నిర్మించాడని విశ్వసిస్తున్నారు. ఏకంగా 100 తలుపులతో ఆలయాన్ని నిర్మించడం విశేషం. అనంతర కాలంలో 13వ శతాబ్దంలో లక్ష్మణ్ సేన్ ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఆ తర్వాత 16వ శతాబ్దంలో రాజా ప్రతాపాదిత్య ఈ ఆలయాన్ని పునర్నిర్మించాడు.



# 5వేల స్కూళ్లు మూసేశారు.. కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



నిరుపేదలను విద్యకు దూరం చేయకూడదన్న ఆలోచనతో చాలా మంది మేధావులు, సామాజిక తత్వవేత్తలతో చర్చించిన తర్వాత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. దసరా పండుగ శుభ సందర్భంగా రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్ నియోజకవర్గం, కొందుర్గ్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. తర్వాత ఏర్పాటు చేసిన వేదిక నుంచి మాట్లాడుతూ ఆ పాఠశాలల ప్రాముఖ్యాన్ని వివరించారు. “ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వేర్వేరు చోట్ల విద్యా బోధన వల్ల ఈ వ్యవస్థ మమ్మల్ని దూరం పెడుతుందన్న భావన విద్యార్థుల్లో కలిగే ప్రమాదం ఉంది. అలాంటి భావన సమాజానికి, దేశానికి మంచిది కాదు. అందుకే పాతిక ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అందరూ కలిసిమెలిసి ఒక సోదర భావంతో చదువుకుని రాణించాలన్న సంకల్పంతో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. నిరుపేదలకు అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఒక్కోచోట 120 నుంచి 150 కోట్ల రూపాయల వ్యయంతో ఈ క్యాంపస్‌లకు శంకుస్థాపన చేస్తున్నాం. ఒక్కో రెసిడెన్షియల్ స్కూల్‌లో దాదాపు 2500 మంది విద్యార్థినీ విద్యార్థులు చదువుకుని, భవిష్యత్తులో వారంతా ఉన్నతస్థాయికి ఎదగాలని, తద్వారా వారు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం” అని సీఎం చెప్పారు. “నిరుపేదలను విద్యకు దూరం చేస్తే ఈ దేశ సంపదకే తీవ్ర నష్టం చేసిన వారమవుతాం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో దాదాపు 5 వేల పాఠశాలలు మూసేశారు. తద్వారా ముఖ్యంగా దళితులు, గిరిజనులు విద్యకు దూరమయ్యే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. పేదల కోసం పనిచేసే అధికారులను తప్పనిసరిగా ప్రభుత్వం, ప్రజలు ఎప్పుడూ అభినందిస్తారు. విద్యా ప్రమాణాలను పెంచాలన్న లక్ష్యంతోనే సుదీర్ఘ కాలంగా ప్రమోషన్లు లేక ఆందోళన చెందుతున్న సందర్భంలో రాష్ట్రంలో 21 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు కల్పించడమే కాకుండా ఎక్కడా వివాదాలకు తావులేకుండా 34 వేల మంది టీచర్లను బదిలీలు చేశాం” అని సీఎం రేవంత్ అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా ముఖ్యమంత్రి ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.”భగవంతుడు ప్రజలకు సుఖశాంతులు కలిగించాలి. పాడిపంటలు ఇవ్వాలని, పిల్లలకు మంచి చదువులు, ఉజ్వల భవిష్యత్తును ఇవ్వాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు” అని అన్నారు.

టార్గెట్ కేసీఆర్:

పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిన కేసీఆర్ విద్యపై దృష్టి పెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదలు చదువుకుంటే బానిసలుగా ఉండరనేది కేసీఆర్ ఆలోచన అని మండిపడ్డారు. తాము 90 రోజుల్లోనే 30వేల మందికి ఉద్యోగాలిచ్చామన్న సీఎం రేవంత్ రెడ్డి.. పిల్లలకు విద్య, పేదలకు వైద్యం ఇవ్వడం తమ విధానం అన్నారు. చేపలు, గొర్రెలు, బర్రెలు ఇవ్వడం కేసీఆర్ విధానం అన్నారు.

# పిఠాపురం అభివృద్ధికి టాప్ గేర్ వేసిన పవన్ కళ్యాణ్!

మొదటి పేజి తరువాయి




**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన శాఖల పరిధిలో కీలక మార్పుల దిశగా అడుగులు వేస్తూనే మరోవైపు తనకు ఎమ్మెల్యేగా డిప్యూటీ సీఎం గా మారడానికి అవకాశం ఇచ్చిన పిఠాపురం ఓటర్ల విషయంలో కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

పిఠాపురంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు

పిఠాపురం నియోజకవర్గ ప్రగతికి ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలను తీసుకుంటున్న పవన్ కళ్యాణ్ తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ దీనిపై దృష్టి సారించి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

వారికి పవన్ ఆదేశాలు

మొత్తం పిఠాపురం నియోజకవర్గంలో 52 గ్రామాలు, రెండు మునిసిపాలిటీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలపై నివేదిక ఇవ్వాలని ఆ ప్రత్యేక బృందాలకు ఆదేశాలు జారీ చేశారు పవన్ కళ్యాణ్. అంతేకాదు పిఠాపురం నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం కోసం చేయవలసిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా అధ్యయనం చేయాలని వారికి సూచించారు.

పవన్ రాజకీయ ప్రస్తానం ఇలా

ఏపీలో జనసేన పార్టీ స్థాపించి రాజకీయాలు మొదలుపెట్టిన పవన్ కళ్యాణ్ రాజకీయాలలో నిలదొక్కుకునేందుకు సుదీర్ఘ పోరాటమే చేశారు. తొలిసారి ఎన్నికలలో రెండు చోట్ల పోటీ చేసిన పవన్ కళ్యాణ్ గాజువాక, భీమవరం లలో పోటీ చేసి రెండు చోట్ల ఓటమిపాలయ్యారు. పవన్ కళ్యాణ్ మాత్రమే కాకుండా జనసేన పార్టీ నుంచి ఒకే ఒక ఎమ్మెల్యే మినహాయించి మిగతా ఎవరు గెలవలేదు.

పిఠాపురం నుండి పవన్ కు పట్టం

గెలిచిన ఎమ్మెల్యే కూడా పవన్ కళ్యాణ్ కు షాక్ ఇస్తూ వైసిపి భజన చేశారు.అయినప్పటికీ పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పట్ల పోరాటానికి తన వంతుగా ముందుకు వచ్చి ముందుకు సాగారు. దీంతో గత ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పవన్ కళ్యాణ్ కు అత్యధిక మెజారిటీ ఇచ్చి ప్రజలు పట్టం కట్టారు.

పిఠాపురం ప్రజల కోసం పవన్ కీలక నిర్ణయం

ఒక్క పిఠాపురం నియోజకవర్గం లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నుంచి పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ విజయకేతనం ఎగరవేశారు. పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ గెలవడాన్ని ప్రతిష్టత్మకంగా భావించిన జనసేన అధినేత తనను ఓట్లేసి గెలిపించిన ప్రజలను మర్చిపోకుండా తన వంతుగా వారికి వెన్నుదన్నుగా నిలిచారు. ఈ క్రమంలోనే పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కీలక నిర్ణయం తీసుకున్నారు.

# రేవంత్ రెడ్డి స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి... కూల్చివేతలకు ఒప్పించాలి

మొదటి పేజి తరువాయి



**హైదరాబాద్ :** కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్ల కూల్చివేత సరికాదన్నారు. ఇక్కడి పేదలకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇళ్లను కొనుక్కున్నారని తెలిపారు. అలాంటి వాటిని కూల్చుడమేమిటన్నారు. మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చునన్నారు. అన్ని డ్రైనేజీలు మూసీలోనే కలుస్తాయని, కనీసం శుద్ధి జరగకుండా నేరుగా నదిలోనే మురుగునీరు కలుస్తోందన్నారు. తక్కువ ఖర్చుతోనే కేంద్ర ప్రభుత్వం గంగానదిని శుభ్రం చేస్తోందని వెల్లడించారు. మూసీ సుందరీకరణకు రూ. 1.50 లక్షల కోట్లు అవసరం లేదన్నారు. రేస్ కోర్స్ స్థలాన్ని అమ్మి మరీ సుందరీకరణ పనులు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎలాంటి ప్లాన్ లేకుండా హైడ్రా పేరుతో కూల్చివేతలు సరికాదన్నారు. ముఖ్యమంత్రి దూకుడుగా వ్యవహరిస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే ప్రజలను బెదిరింపులకు, భయాందోళనకు గురి చేసిందన్నారు. హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ అన్నారు. హైడ్రా బాధితులు ఆందోళన చెందవద్దన్నారు. మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

బస్ డిపో, మెట్రోను కూల్చాలని డిమాండ్

గతంలోనూ ప్రభుత్వాలు నిర్మాణాలను కూల్చివేశాయని, కానీ ఇప్పుడు పేరు మాత్రమే హైడ్రా అని మార్చారని కిషన్ రెడ్డి విమర్శించారు. చెరువులను, నాళాలను కాపాడేందుకే అని చెప్పే హైడ్రా మొదట మూసీ నదిలో ఉన్న బస్సు డిపోను, మెట్రో పిల్లర్స్‌ను, మెట్రో స్టేషన్‌ను కూల్చాలని డిమాండ్ చేశారు. వాటిని కూల్చకుండా పేదల ఇళ్లు ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా తనను సంప్రదించడం లేదని స్పష్టం చేశారు.

ఎన్నికల ఫలితాలపై స్పందించిన కిషన్ రెడ్డి

జమ్ము కశ్మీర్ ఎన్నికల ఫలితాలపై కిషన్ రెడ్డి స్పందించారు. ఆ రాష్ట్రంలోని 98 శాతం హిందువుల ఓట్లు తమకే వచ్చాయన్నారు. కశ్మీరీ పండిట్ల ఓట్లు బీజేపీకే పడ్డాయన్నారు. ఆర్టికల్ 370 రద్దు ఓ చరిత్ర, దానిని తిరిగి తీసుకువచ్చే అవకాశమే లేదన్నారు. ఝూర?ండ్ ఎన్నికల్లోనూ తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో పాక్ ఆటలు సాగవన్నారు.

# కియా షోరూమ్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి :** మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా కార్ల షోరూమ్‌ను మంత్రి నారా లోకేశ్ ఇవాళ (శుక్రవారం) ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో పక్క రాష్ట్రాలతో ఏపీ పోటీ పడాలని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని, పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్న వారందరినీ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే నారా చంద్రబాబు నాయుడు అని లోకేశ్ పేర్కొన్నారు. ఎక్కడి వెళ్లినా చంద్రబాబు నాయుడి రాష్ట్రం అంటున్నారని, ఆయనపై ఉన్న విశ్వసనీయత, నమ్మకం వల్లే రాష్ట్రంలోకి తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనిపించే కియా కార్లు ‘మేడిన్ ఆంధ్రప్రదేశ్’ కావడం గర్వించదగ్గ విషయమని లోకేశ్ వివరించారు. రాజధాని ప్రాంతంలో ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. సేవల రంగానికి చెందిన కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొస్తామని ఆయన అన్నారు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమల నెలకొల్పుతామని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనకు వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక రెడ్‌బుక్‌లో పేరు ఉందంటూ వైసీపీ నాయకులు వణికిపోతున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినట్టుగానే భూకబ్జాలకు పాల్పడిన వారిపై, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని అన్నారు. అలాంటి వారిని విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఫేక్ ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఫేక్ ప్రచారం చేసేవారిపై చర్యల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరంలేదని అన్నారు.

# జమిలికి చంద్రబాబు సై ఏపీలో ముందస్తు, జగన్ కు కలిసొచ్చేనా..!!

మొదటి పేజి తరువాయి




ఆ కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కొద్ది రోజుల క్రితం కేంద్రం ఆ రిపోర్టును ఆమోదించింది. శీతాకాల పార్లమెంట్ సమావేశా ల్లో జమిలికి సంబంధించిన బిల్లులను ఆమోదించేలా కార్యారణ సిద్దం అవుతోంది. ఇదే సమయం లో ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేత సీఎం చంద్రబాబు సైతం జమిలికి మద్దతు ప్రకటించారు. పార్లమెంట్ తో పాటుగా ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగటం ఖాయంగా కనిపిస్తోంది.

చంద్రబాబు సిద్దం

షెడ్యూల్ ప్రకారం 2029 మార్చి తరువాత ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, ఢిల్లీ ముఖ్య నేతల్లో జరుగుతున్న చర్చ మేరకు 2027 జూన్ నుంచి ఎప్పుడైనా జమిలి జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఏపీలోనూ ముందస్తు ఎన్నికలు ఖాయమనే అభిప్రాయం ఉంది. దీంతో..ఈ నిర్ణయానికి మద్దతు ప్రకటిస్తూనే.. ఆ దిశగానే పాలనా పరంగా. రాజకీయంగా చంద్రబాబు నిర్ణయాలు అమలు చేసేలా సిద్దపడుతున్నట్లు తెలుస్తోంది. కేంద్రం తీసుకొచే బిల్లుల ద్వారా సాంకేతిక సమస్యలను సైతం అధిగమించి జమిలి నిర్వహణకు మోదీ ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. దీంతో, ఏపీలోనూ 2027 లోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉందనే చర్చ బలంగా వినిపిస్తోంది.

కలిసొచ్చేదెవరికి

అదే జరిగితే ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు మాత్రమే పూర్తవుతుంది. దీంతో.. తమ హామీల అమలు..రాజధాని...పోలవరం చంద్రబాబుకు ప్రధాన అంశాలుగా మారనున్నాయి. జమిలి ఖాయమని భావిస్తున్న వేళ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. ఇదే మూడు పార్టీల కూటమిగా కొనసాగుతారా అనేది కీలక అంశం. మరో వైపు మాజీ సీఎం జగన్ తిరిగి తమకు అధికారం దక్కటం ఖాయమనే ఇప్పటికే చెబుతున్నారు. పార్టీ ప్రక్షాళన నిర్ణయాలు తీసుకుంటూనే..కూటమి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. దీంతో.. ప్రచారం సాగుతున్నట్లుగా 2027లోనే ఎన్నికలు వస్తే ఎవరికి కలిసి వస్తుందనేది ఇప్పుడు కీలక చర్చగా మారుతోంది.


## టాటా ట్రస్ట్ చైర్మన్‌గా రతన్ టాటా సోదరుడు నోయెల్ టాటా నియామకం

మొదటి పేజి తరువాయి

నోయెల్ టాటా రతన్ టాటా మరణం తర్వాత టాటా గ్రూపు నిర్వహణకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. టాటా ట్రస్ట్‌ల చైర్మన్‌గా రతన్ టాటా పిన సోదరుడు నోయల్ టాటా నియమితులయ్యారు. ఈ మేరకు ముంబైలో ఇవాళ (శుక్రవారం) జరిగిన బోర్డు సమావేశంలో కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. నోయెల్ టాటా ప్రస్తుతం టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గా ఉన్నారు. నోయెల్ టాటా 2000 ఆరంభంలో టాటా గ్రూపులో అడుగుపెట్టారు. ఆ నాటి నుంచి టాటా గ్రూప్ పురోగమనంలో ఆయన కూడా కీలక వ్యక్తిగా కృషి చేస్తున్నారు. సర్ రతన్ టాటా ట్రస్ట్, దొరాబ్జీ టాటా ట్రస్ట్‌ల సమావేశం అనంతరం ఇవాళ ఆయనను ఛైర్మన్‌గా ఎంపిక చేశారు. కాగా దివంగత రతన్ టాటా 1937లో సాంప్రదాయ పార్శీ కుటుంబంలో జన్మించారు. అయితే ఆయన 10వ ఏట తల్లిదండ్రులు నావల్ టాటా – సూనీ టాటా విడాకులు తీసుకున్నారు. దీంతో రతన్ టాటా తన అమ్మమ్మ వద్ద పెరిగాయి. తండ్రి రెండవ పెళ్లి చేసుకున్నారు. నోయెల్ టాటా తల్లి సిమోన్ టాటాయే రతన్ టాటాకు సవతి తల్లి. ఆమె ఒక ఫ్రెంచ్–స్విస్ కాథలిక్. ప్రస్తుతం ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఆమె ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఇక రతన్ టాటా తమ్ముడు జిమ్మీ వ్యాపారంలో అడుగుపెట్టలేదు. దక్షిణ ముంబైలోని కొలాబాలో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతున్నారు. కేవలం రెండు బెడ్‌రూమ్‌లు ఉన్న అపార్ట్‌మెంట్‌లో ఆయన నివసిస్తున్నారు. కాగా టాటా సన్స్ ట్రస్ట్ కింద మొత్తం 14 ట్రస్ట్‌లు ఉన్నాయి. అయితే టాటా సన్స్ యాజమాన్యంలో ఎక్కువ భాగాన్ని సర్ రతన్ టాటా ట్రస్ట్, దొరాబ్జీ టాటా ట్రస్ట్‌లే నిర్వహిస్తుంటాయి.

## తిరుమల శ్రీవారి చక్రస్నానానికి ఘనంగా ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి



**అమరావతి :** తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. రేపు స్వామివారికి చక్రస్నానం ఘట్టం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీగా ఏర్పాట్లు చేస్తోంది. దీనిపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల్లో చివరి అంకం చక్రస్నానానికి 30 వేల మందికి పైగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. భక్తుల రాకకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఎంట్రీ గేట్లు, ఎగ్జిట్ గేట్లు ఏర్పాటు చేశామని... భద్రతాపరంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని వివరించారు. మొత్తం 40 వేల మంది సిబ్బంది సేవలు వినియోగించుకుంటామని... పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని ఈవో శ్యామలరావు వెల్లడించారు. స్వామివారి పుష్కరిణి వద్ద రెండు బోట్లు కూడా సిద్ధంగా ఉంచామని తెలిపారు.

## చిలకలూరిపేటలోని ఐసీఐసీఐ బ్యాంకు స్కాంలో సీఐడీ విచారణ..




(కూకట్‌పల్లి) **(నేటి శుభోదయ):** బ్యాంకులో మోసపోయిన 72 మంది బాధితులను గుర్తించిన సీఐడీ అధికారులు.. రూ. 28 కోట్ల కుంభకోణం జరిగినట్లు గుర్తింపు.. భాదితులకు రెండు నెలలుగా ఫిక్స్ డిపాజిట్ల వడ్డీ ఖాతాకు జమ కాకపోవటంతో సదరు ఖాతాదారులు బ్యాంక్ కి వెళ్లి నీలాదీయటంతో బైట పడిన ఉదంతం..

## దసరా పండుగను పురస్కరించుకొని హైదర్గూడా లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** విజయదశమి పండుగను పురస్కరించుకొని సర్కిల్ పరిధిలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. అత్తాపూర్ హైదర్గూడా, ఉప్పర్ పల్లి రాజేంద్రనగర్ బుద్వేల్ శివరాంపల్లి మైలార్దేవ్పల్లి తదితర బస్తీలలో మహిళలు బతుకమ్మను సుందరంగా పేర్చి



కొత్త మాట పాటలతో సందడి చేశారు. హైదర్ గూడా ప్రాంతంలో మిద్దెల సురేందర్ రెడ్డి ముద్దేల సురేష్ రెడ్డి ఇతర నాయకుల సమక్షంలో మహిళలందరూ పెద్ద ఎత్తున అత్యంత సుందరంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. బంగారు బతుకమ్మ అంటూ పాటలు పాడుతూ తమలోని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇక యువత విషయానికొస్తే అందంగా ముస్తాబవడమే కాకుండా రంగురంగుల బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో సందడిని నెలకొల్పారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ మా ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం పూర్వజన్మ సుప్రతంగా భావిస్తున్నామని అన్నారు . దసరా పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన బతుకమ్మలను స్థానిక గుంటల్లో నిమజ్జనం చేసి అనంతరం ఇంటికి చేరుకుని దసరా పండుగను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించుకున్నారు. పలు కార్యక్రమాలలో బతుకమ్మ నిమజ్జనం అలాగే దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## బోనకల్ మండలం మరియు ఖమ్మం జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు



విజయదశమి సందర్భంగా ప్రతి కుటుంబంలో వెలుగులు విరజల్లుతూ... వారు చేసే ప్రతి పని విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.....

ప్రేమతో....
మీ....
బానోతు కొండ
ఎక్స్ జెడ్పిటిసి
బోనకల్,
ఖమ్మం జిల్లా....

## హరి హర క్షేత్రం లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు





దమ్మపేట **(నేటి శుభోదయ):** దమ్మపేట - మందలపల్లి మధ్యలో గల అయ్యప్ప స్వామి దేవాలయం లో గల కనక దుర్గమ్మ అమ్మవారికి దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగాజరుగుచునవి శుక్రవారం అమ్మవారు మహిషసురా మర్ధిని గా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ పసుమర్తి రాంబద్రం మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవలో భాగంగా అమ్మవారు ప్రతి రోజు వివిధ అలంకరాల్లో దర్శనం ఇస్తున్నారు అని ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమలు అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది అన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న శ్రీనివాస్ యాదవ్

### చీపునుంతల గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు





తలకొండపల్లి **(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు శ్రీనివాస్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ బాగుండాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండి అందరు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపారు. అందరికంటే ముందుగా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, నాయకులు జనార్దన్ రెడ్డి, నరోత్తం రెడ్డి ,బాల కుమార్ గౌడ్, దర్శన్ గౌడ్ ,శేఖర్ గౌడ్,శ్రీనివాస్ , రమేష్ గౌడ్ ,అభినవ్, తేజ, ఉత్సవ కమిటీ సభ్యులు,పాత్రికేయులు , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమం



కొత్తగూడెం**(నేటి శుభోదయ):** కొత్తగూడెం పట్టణం రామా టాకీస్ ఏరియా ప్రగతి మైదానం రాజీవ్ పార్క్ వద్దనున్న శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో దసరా నవరాత్రులను పురస్కరించుకుని 12వ తేదీ శనివారం అమ్మవారి పేరుమీద అన్నం ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సిరాచిరంజీవి దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అమ్మవారి భక్తులు, కొత్తగూడెం పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అదే సాయంకాలం అమ్మవారి శోభాయాత్ర ఊరేగింపులో పాల్గొనవలసిందిగా ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరపున తెలియ చేస్తున్నామన్నారు.

## డిప్యూటీ సీఎం కి వినత పత్రం అందజేసిన సిపిఎం బోనకల్ గ్రామ శాఖ

**24 గంటల వైద్యంతో పాటు 30 పడకల ఆసుపత్రిది సౌకర్యం కల్పించాలని**

**ప్రమాదాలు జరగకుండా సినిమా హాలు , పంచాయతీ కార్యాలయం వద్ద డైవర్షన్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని కోరిక**

**చికెన్ పార్టీ నాయకులు**

**సానుకూలంగా భట్టి విక్రమార్క**






రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్, అక్టోబర్ 11 :- బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను శుక్రవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా వచ్చి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ని ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. బహిరంగ సభ అనంతరం డిప్యూటీ సీఎం కి బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలను అందజేశారు. బోనకల్ థియేటర్ సెంటర్లో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండుటవలన తరచూ ప్రయాణికులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుటమే కాకుండా ఇటీవల ఇద్దరు వ్యక్తులు మరణించారని కావున ఆ ప్రదేశంలో రింగు ఏర్పాటు చేయాలని, అలాగే బోనకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఆ వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు నారపోగు జాన్ సైమన్, చేబ్రోలు రవి తదితరులు ఉన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థ...

- **2026 సంవత్సరంలో.....**
- **మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్రమంత్రి : దుద్దిల్ల శ్రీధర్ బాబు...**
- **పెద్దపల్లి ఏంపి: గడ్డం వంశీ కృష్ణ.....**
- **జిల్లా కలెక్టర్ : కోయ శ్రీ హర్ష.....**
- **4 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా భోదన...**



పెద్దపల్లి, మంథని**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్రం లో ప్రపంచ మేటీ విద్యార్థులను తయారు చేసేలా యంగ్ ఇండియా విద్యా సంస్థల ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి మంథని మండలంలో అడవి సోమనపల్లి గ్రామంలో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన చేశారు.

**ఈ సందర్భంగా మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ....**

మార్పు తిసుకువస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామని అన్నారు. గ్యారెంటీ పథకాలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల సబ్సిడీ సిలిండర్, మరియు ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం వచ్చే నెల నుంచి ప్రారంభిస్తామని అన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా, బడుగు బలహీన వర్గాల పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్యాబినెట్ సహచరులు ఎన్నికల సమయంలో చెప్పిన మాట ప్రకారం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థల క్రింద ప్రభుత్వం మొదటి విడతలో 28 పాఠశాలలను మంజూరు చేసిందని, మానేరు నది ఒడ్డున ఉన్న అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత విద్యా సంస్థ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించిన డిఎస్సీ నియామకం అంశాన్ని రికార్డు సమయంలో ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి, ఇటీవల ముఖ్యమంత్రి చేతుల మీదుగా 11 వేలకు పైగా నూతన టీచర్లను నియమించడం జరిగిందని, ఇదే గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ అనే యువకుడికి ఎస్.జి.టి ఉద్యోగం లభించిందని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ ఉన్న టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, విద్యాశాఖ మెరుగుపరిచేందుకు కమిషన్ ఏర్పాటు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో , అన్ని వసతులతో కుల, మత భేదాలు లేకుండా మన విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థను మంజూరు చేస్తుందని, 25 ఎకరాల విస్తీర్ణంలో ఎస్సి, ఎస్టీ ,బీసి, మైనారిటీ వంటి అన్ని రంగాల విద్యార్దులు ఒకే ప్రాంగణంలో చదివేలా ఈ విద్యా సంస్థ ఉంటుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన అందుతుందని, విద్యార్థుల సౌకర్యం కొరకు తరగతి గదులలో డిజిటల్ స్మార్ట్ బోర్డ్, కంప్యూటర్ ల్యాబ్ , 5 వేలకు పైగా పుస్తకాలతో కూడుకున్న గ్రంథాలయం మొదలగు అత్యాధునిక సౌకర్యాలతో 25 ఎకరాల విస్తీర్ణంలో విద్యాసంస్థ నిర్మాణం ఉంటుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల్లో క్రికెట్ , ఫుట్ బాల్ ,బాస్కెట్ బాల్, టెన్నిస్ మొదలగు క్రీడలు ఆడేందుకు అవసరమైన గ్రౌండ్, ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. వచ్చే సంవత్సరం దసరా నాటికి ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని, అన్ని వర్గాల విద్యార్థులు ఒకేచోట అంతర్జాతీయ స్థాయి విద్య అందుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలలో ,2500 పైగా విద్యార్థుల చదువుకుంటారని, వీరికి 120 మంది టీచర్లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా సొంతంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 250 నుంచి 300 కోట్లు ఖర్చు చేసి ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణం చేస్తున్నామని అన్నారు. త్వరలో రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో కూడా ఇటువంటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ లోను మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ.......బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించి ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలను నిర్మిస్తుందని అన్నారు. మన రాష్ట్ర భవిష్యత్తు పిల్లలని, అటువంటి పిల్లల కోసం సమీకృత విద్యాలయాలు నిర్మించడం సంతోషకరమని అన్నారు. బీ ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి విద్యా హక్కు కల్పించారని అన్నారు. హైదరాబాద్ లో కాక వెంకట స్వామి విద్యా సంస్థను ఏర్పాటు చేసి సంవత్సరానికి 5 వేల మందిని తక్కువ ధర విద్య అందిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...,.పిల్లలకు అవసరమైన వసతులతో కూడిన రెసిడెన్షియల్ విద్యా సంస్థ ఆశించిన



స్థాయిలో లేవని గమనించి ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, ముందస్తుగా 28 నియోజకవర్గాలలో నేడు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లాలో మంథని అసెంబ్లీ నియోజకవర్గంలోని అడవి సోమనపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ మంజూరు కావడం జరిగిందని అన్నారు. 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థ నిర్మిస్తున్నామని, భవిష్యత్తు అవసరాల కోసం మరో 5 ఎకరాలు విస్తరించే అవకాశం సైతం ఇక్కడ ఉందని, గ్రామ ప్రజలకు ఇబ్బంది కాకుండా ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థ కోసం 900 మీటర్ల ప్రత్యేక 4 లైన్ రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు రూపొందించామని అన్నారు. నాణ్యతతో కూడిన భవన నిర్మాణ వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ,ఆర్.- బి ఈ.ఈ.భావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరంటెండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకును కోరుకునే పూలపండుగ బతుకమ్మ పండుగ

**దసరా పండుగ తెలంగాణా సంస్కృతికి ప్రతిబింభం**

**మహిళలు సంతోషంగా ఉంటేనే దేశం షుబిక్షంగా ఉంటుంది**

**ప్రకృతిని కాపాడుకునే భాధ్యతను గుర్తుచేసే పండుగ బతుకమ్మ**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**మహిళలతో ఆడిపాడిన ఎమ్మెల్యే**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **(నేటి శుభోదయ):** అందరూ బాగుండాలని మహిళలు కోరుకునే పండుగ బతుకమ్మ పండుగని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం పాల్వంచ పట్టణ ప్రంతాల్లోని పలు బస్తీల్ల్ జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి ఆడి పాడి ఉత్సహపర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండుగలు తెలంగాణ సాంస్కృతికి ప్రతిభింబమని, దేశంలో, ప్రపంచదేశాల్లో స్థిరపడిన తెలంగాణా కుటుంబాలు ఘనంగా జరుపుకునే పండుగ అని అన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే దేశం షుబిక్షంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేసేందుకు బతుకమ్మ పండుగ దోహదపడుతుందన్నారు. అనాదిగా వస్తున్న ఈ పండుగను గతంలో హైజాక్ చేసే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ డాకా నాయక్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు, సలిగంటి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, నునవత్ గోవింద్, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వేములపల్లి శేఖర్, భూక్యా విజయ్, రంజిత్, అజయ్, రవి, వెంకన్న, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసిన

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **(నేటి శుభోదయ):** కొత్తగూడెంలోని గోధుమ వాగు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ ఘాట్ లను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు గురువారం రాత్రి సందర్శించి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనమా రాఘవ మాట్లాడుతూ దేశంలోనే పూల పండగ జరుపుకుంటున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని, మహిళలు పూలను సుందరంగా అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ ఒకరినొకరు కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకోవడం మన



తెలంగాణ రాష్ట్రంలోని సాంప్రదాయమని, బతుకమ్మ పండుగకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో వనమా రాఘవ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి లౌడియ సత్యనారాయణ (సంపు), టీబీజీకేస్ నాయకులు కాపు కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు మేకల నాగబాబు, గౌస్, హుస్సేన్ ,బొమ్మిడి రమాకాంత్, ప్రసాద్, నవతన్, తెలుగు అశోక్, జానీ, గోవిందు, తమ్మిశెట్టి అశోక్, సురేందర్, పితాని సత్యనారాయణ, హైమత్, సందీప్, రసూల్, రాజవరపు మురళి,రాజు, బొందుగుల శ్రీధర్, శ్రీను, నిజం, హమీద్, వీరన్న, మంజుల, రామారావు,కాజా, లచ్చిరాం, షరీఫ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా



### డాక్టర్ కే.వి కృష్ణారావు నియామకం.

ఖమ్మం**(నేటి శుభోదయ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కే.వి కృష్ణారావు గత ఆరు సంవత్సరాల నుండి తమ వంతు బాధ్యతలను నిర్వహిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలు తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలనే నినాదంతో తెలంగాణ ఉద్యమకారులను భాగస్వాములు చేసి ప్రభుత్వం ఏర్పాటు లో సమర్ధవంతంగా పనిచేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో డాక్టర్ కే.వి కృష్ణారావు చేసిన కృషి నీ గ్రహించి రెండోసారి కూడా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ పదవిని ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ప్రకటించారు . ఈ సందర్భంగా డాక్టర్ కే.వి కృష్ణారావు మాట్లాడుతూ ఉద్యమకారులందరును కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కొరకై పోరాడి ఉద్యమని మరింత బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు . తమపై నమ్మకంతో మరోసారి ఈ బాధ్యత అప్పజెప్పినందుకు రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు మరియు రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచం పంపిణి




**ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు....**

**పెద్దపల్లి ఏంపి : గడ్డం వంశీ కృష్ణ.....**

**జిల్లా కలెక్టర్ : కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, మంథని :**(నేటి శుభోదయ):** మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏంపి వంశీ కృష్ణ, జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తో కలసి ఐటి పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతి రక్షక కవచ కిట్ పై దాదాపు 9 వేల రూపాయలు ఖర్చు చేసి సబ్సిడీపై పూర్తి ఉచితంగా గౌడ సోదరులకు అందిస్తుందని, చెట్టు పై కల్లు తీసేందుకు వెళ్లినప్పుడు ఈ కిట్ ఉపయోగించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని, ప్రతి గౌడ సోదరుడు ఈ కిట్ ను వినియోగించాలని అన్నారు. చెట్టు పైకి ఎక్కి కళ్ళు తీసే గౌడ సోదరులను గుర్తించి కాటమయ్య రక్షక కిట్లను ముందుగా పంపిణీ చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమ,ఆర్.- బి ఈ.ఈ.భావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, ఎక్సైజ్ సూపరంటెండెంట్ మహిపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు,గౌడకులస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## దసరా కానుకగా విద్యుత్తు శాఖ

## అనుమాన్ కార్మికుల జీతాలు పెంపు పట్ల హర్షం



### ప్రభుత్వానికి, యాజమాన్యానికి కృతజ్ఞతలు

ఖమ్మం**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ , టీజీ యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ విజ్ఞప్తుల పోరాటాల మేరకు ఎన్ పీడీసీఎల్ లో పనిచేస్తున్న అన్ మేన్ కార్మికులకు స్కిల్ వేతనాలు , ఐటిఐ లేని కార్మికులు జీతాలు పెంపుదల పట్లా యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలను టిజి యుఇఇయు - సీఐటీయూ ఎన్.పి.డి.సి.ఎల్ కంపెనీ కమిటీ తరపున కార్యదర్శి ఎం.ప్రసాద్ తెలియజేశారు .

## ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్..



**(నేటి శుభోదయ): వల్లభనేని సత్యనారాయణ (నాని) గారికి.. స్వదేశాగమన శుభాకాంక్షలు.. తుంగల ప్రదీప్ కుమార్. (ఐ న్యూస్ రిపోర్టర్.. పెనమలూరు నియోజకవర్గం) సామంతుల శివ గోపాల్ (ప్రైమ్ నైన్ రిపోర్టర్.. పెనమలూరు నియోజకవర్గం)**

### నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిని కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **(నేటి శుభోదయ):** రాష్ట్ర ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పండుగను ఐకమత్యంతో జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలన్నారు. దసరా సందర్భంగా జమ్మి పూజలు జరిగే ప్రాంతాల్లో మున్సిపల్, గ్రామపంచాయతి శాఖలు ప్రజలకు అలంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా గాట్లు, బస్తి, గ్రామ సెంటర్లలో ఏర్పాట్ల పట్ల మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల అధికారులను, నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీలను అయన అభినందించారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యా బోధన...

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### 657 కోట్లతో అమ్మ ఆదర్శ పాఠశాల

### క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు

### అవసరమైన సదుపాయాలు కల్పన

### విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత



ఖమ్మం **(నేటి శుభోదయ):** ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్ :జిల్లాలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని, పాలేరు నియోజకవర్గంలో ముందుగా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. విద్య పట్ల గడిచిన 10 నెలల కాలంలో పేదలకు మంచి చేయాలని ఉద్దేశంతో చేసిన పనిని గమనించాలని అన్నారు. 657 కోట్లు ఖర్చు చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేశామని అన్నారు. గడిచిన 10 ఏళ్ళలో పెండింగ్ లో ఉన్న 22 వేల టీచర్ల పదోన్నతులు, 34 వేల టీచర్ల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేశామని, మెగా డీఎస్సీ ద్వారా 11 వేల 6 పోస్టులు రికార్డు సమయంలో భర్తీ చేశామని అన్నారు. పేద ప్రజల పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుకునే దిశగా 125 నుంచి 150 కోట్లు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని, నేడు మొదటి విడతలో 28 పాఠశాలలకు శంకుస్థాపన చేస్తున్నామని , భవిష్యత్తులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇటువంటి పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణం లో క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా అవసరమైన మైదానాలు, కోర్టులు ఏర్పాటు చేస్తామని అన్నారు. సుమారు 2750 నుంచి 3 వేల మంది విద్యార్థులు ఉండే విధంగా వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఉన్న వసతుల కంటే 100 రెట్లు మెరుగ్గా మన ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థలో ఉంటాయని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యతో పాటు యువతకు అభిరుచి ఉన్న రంగాలలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహేంద్ర చైర్మన్ గా ఏర్పాటు చేసిందని, దీని భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఫోర్త్ సిటీ లో శంకుస్థాపన చేశారని, ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ లను టాటా కంపెనీ తో టై అప్ చేసి ప్రభుత్వ వాటా 300 కోట్ల, ప్రైవేట్ రంగం నుంచి 2400 పైగా కోట్లు కేటాయించి వాటిని అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని, వీటిలో శిక్షణ తర్వాత విద్యార్థులకు నేరుగా టాటా, అపోలో వంటి ప్రముఖ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు కార్యక్రమంలో

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి మాట్లాడుతూ,

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల వంటి సౌకర్యం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది చాలా ప్రత్యేకమైందని ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ వర్గాల పిల్లలు ఒకే చోట చదువుకునేందుకు అవసరమైన సౌకర్యాలతో ప్రభుత్వం దీన్ని నిర్మిస్తుందని అన్నారు. జాతీయ విద్యా కమిషన్ నూతన పాలసీ ప్రకారం క్లాస్ రూమ్ సైజు, ల్యాబ్ సైజ్ పాటిస్తూ భవన నిర్మాణాలు జరిగేలా చూడాలని ఎంపీ కలెక్టర్ కు సూచించారు. విద్యార్థులు చాలా మంది ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ కు చదువుకునేందుకు వస్తారని, ఇటువంటి పాఠశాలను నిర్మించడం ద్వారా ఆ అవసరం రాదని అన్నారు.మనం నిర్మించే పాఠశాలలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతం కావాలని ఎంపీ ఆకాంక్షించారు.

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,

ఖమ్మం జిల్లాకు ఈ రోజు చారిత్రాత్మక రోజు అవుతుందని, ఏ కులం, ఏ వర్గం వారైనా మన పిల్లలకు మంచి విద్యను అందించాలని కోరుకుంటామని, అదే ఆలోచనతో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా 3 వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు సివిల్ పనులు నాణ్యతతో పూర్తిచేసి విద్యార్థులకు వేగవంతంగా అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రేనాల్ శ్రేష్ఠ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండలం తహశీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు సమిష్టిగా శ్రమించాలి

### తెలంగాణకు తలమానికమైన సంస్థను

### అభివృద్ధివైపు నడిపిద్దాం

### కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం,

### ప్రభుత్వం దృష్టి సారించాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని



కొత్తగూడెం**(నేటి శుభోదయ):** సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిషతుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూగర్భగనులు, ఉపరితల గనులు, అనుబంద విభాగాల్లో శుక్రవారం



నిర్వహించిన 'ఉజ్వల సింగరేణి..కార్మికుల పాత్ర' కార్యక్రమానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు మాత్రమే పరిమితమై తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థను మరింత అభివృద్ధివైపు నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని, కార్మికుల కష్టార్జితాన్ని అప్పనంగా దోచుకొని తమ ఖజానాను నింపుకుందని, సిఎస్ఆర్ నిధులు కోల్ బెల్ట్ ప్రాంతాల అభివృద్ధికోసం కాకుండా మంత్రుల నియోజకవర్గాలకు మళ్ళించుకొని అన్యాయం చేశారని, మితిమీరిన రాజకీయ జోక్యంతో సంస్థను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించాలని సూచించారు. ఒకపూట భోజనం, ఒక స్వీట్ బాక్సుతో కార్మికులు, ఉద్యోగులు సంతృప్తి చెందరని, వారి సంక్షేమంకోసం కృషిచేయాలన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకతపైనే దృష్టిపెడితే సరిపోదని కార్మికులు, కార్మిక కుటుంబాలకు, కార్మిక వాడలకు కావాల్సిన సదుపాయాలు, చట్టపరమైన హక్కులు కల్పించి ఆరోగ్యవంతమైన అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం, ప్రభుత్వం ద్రుష్టి సారించాలని కోరారు. ఇటీవల కాంట్రాక్టు కార్మికులకు సాధించిన లాభాలవాట, పీఎల్ఆర్ బోనస్, పండుగ అడ్వాన్సులు, వివిధరకాల అలవెన్సులు సాధించి పెట్టింది సుదీర్ఘ చరిత్ర ఉన్న ఏఐటీయూసీనేని, యూనియన్ కొమరయ్య, విఠల్ రావు వంటి నాయకుల కృషి ఉందని గుర్తుచేశారు. కార్మికులకు, కార్మిక కుటుంబాలని, ఉద్యోగులకు, అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని కూనంనేని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు కె రాజ్ కుమార్, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, వట్టికొండ మల్లిఖార్జున రావు, ఎస్ వి రమణమూర్తి, గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, రాములు, కిష్టోఫర్, మధుకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అంశంపై అవగాహన సదస్సు

### సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

### (ప్రభుత్వ సంస్థ) కొత్తగూడెం ఏరియా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **(నేటి శుభోదయ):** కొత్తగూడెం ఏరియా లోని ఏరియా వర్క్ షాప్ , పద్మావతి ఖని మైన్ నందు ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర అన్న అంశంపై అవగాహన సదస్సు కార్యక్రమంను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో రామసహాయం రఘురామరెడ్డి (ఎంపీ) కూనంనేని సాంబశివరావు (ఎంఎల్ఎ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తు బాధ్యత ఉద్యోగులపై ఉందని అన్నారు. అలాగే నూతన బొగ్గు గనులు రావడం కొరకు మా వంతు కృషి చేస్తామని సింగరేణిని కాపాడుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. ఏరియా జిఎం మాట్లాడుతూ కంపెనీ యొక్క స్థితిగతులను మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో



వివరిస్తున్నామని తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సలహా సూచనలను అనుసరించి ఉద్యోగులకు సింగరేణి సంస్థ స్థితిగతులను వివరించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సంస్థ పురోభివృద్ధికై కృషి చేయాలని, అలా చేయవలసిన బాధ్యతలను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. అలాగే మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివరాల ప్రకారం సంస్థ ముందుకు సాగాలంటే విద్యావంతులైన ఉద్యోగులు, యంత్రాల పని గంటలు పెంచుకొని నాణ్యమైన బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించాలని కోరారు. అనంతరం ఉద్యోగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. సత్తుపల్లి నందు కూడా ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమమునకు డాక్టర్ మట్ట రాగమై (ఎంఎల్ఎ) సంస్థ చైర్మన్ అండ్ డైరెక్టర్ ఎన్.బలరాం పాల్గొన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ ఏ ఉపేంద్ర బాబు, ఏజీఎం(ఫైనాన్స్) కే.హన సుమలత, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, పివికె.5ఇంక్లైన్ మైన్ ఏజెంట్ బి.రవీందర్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి శ్రీ రమేష్, డిజిఎం (ఈఅండ్ఎం) టి శ్రీకాంత్, డిజిఎం (ఈఅండ్ఎం) కె సూర్యనారాయణ రాజు, ఏరియా సర్వే ఆఫీసర్ ఎస్. సదానందం, పివికె.5ఇంక్లైన్ మైన్ మేనేజర్, శ్యాం ప్రసాద్, ఏరియా క్వాలిటీ మేనేజర్ మదన్మోహన్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాసరావు, రెస్క్యూ మేనేజర్ బి.అనంతరామయ్య, జికెఓసిమేనేజర్ మురళి, సీనియర్ పిఓలు ఎం.మురళి, హరీష్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.శౌర్య, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ కే సౌజన్య, సిహెచ్ సాగర్, సిహెచ్.సాగర్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, కాంటాక్ట్ కార్మికులు ఇతర సభ్యులు పాల్గోన్నారు.



శుభోదయ



# ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా లక్ష్మీపురం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం


- నేను ప్రభుత్వ బడిలోనే చదివాను.., ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసు.
- ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలు, ఆలోచనలను అమలు చేస్తాం
- రాష్ట్ర అభివృద్ధిలో నా పాత్రతో పాటు ఓటు వేసిన మధిర ప్రజలకు వాటా ఉంది.
- లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- లక్ష్మీపురంలో వేదిక పైకి ఆహ్వానించి మాట్లాడించి ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





రాథోడ్(**నేటి శుభోదయ**): బోనకల్, అక్టోబర్ 11 :- అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ముందే పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రావడానికి వీలుగా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రూ. 6.20 కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుంచి వయా గోవిందపురం మీదుగా లక్ష్మీపురం వరకు, 6.80 కోట్ల రూపాయలతో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన లక్ష్మీపురం పరిసర గ్రామాల ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలకు తెగించి రజాకారులతో పోరాడి ప్రాణాలను అర్పించిన ఆనాటి మహనీయుల త్యాగాలను వృధా పోనివ్వమని వారి ఆశలు ఆకాంక్షలు ఆలోచనలను ప్రజాస్వామిక తెలంగాణలో అమలు చేస్తామని అన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న ఉద్యమం విజయవంతం కావడానికి కూడా మధిర గడ్డనే తోడ్పాటును అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక చారిత్రాత్మక పోరాటాలు త్యాగాలకు నెలవైన మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని వివరించారు. మధిర ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి పంపడం వల్లనే రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మేలు చేసే ఆలోచనలు చేసి అమలు చేస్తున్న దానిలో నాతో పాటు మధిర నియోజకవర్గ పౌరులకు ప్రతి ఒక్కరికి వాటా ఉందన్నారు.







### సర్కార్ బడిలోనే చదివా ..ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసు

లక్ష్మీపురం లో ఉండే నేను చదువుకోడానికి మూడో తరగతి నుంచి దగ్గర్లో ఉన్న వైరాకు ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లేవాడినని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు సింగల్ టీచర్, అన్ని తరగతులకు ఆయనే పాఠాలు చెప్పేవారు. మోకాళ్ళ లోతు నీళ్లు, గుట్టల మీదుగా నడుచుకుంటూ, రోడ్లు దాటుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడిని.. నా బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎట్లా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని తల్లిదండ్రులు ఆందోళన చెందే వారు. మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తలదువ్వి చేయి పట్టుకొని నడిపించుకుంటూ వచ్చేది.. నేను బడికి వెళ్లి తిరిగి వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉండేదని తన అనుభవాన్ని పంచుకున్నారు. ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఈ పాఠశాలలకు నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని డిజైన్లు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న అనుభవాలను సైతం పంచుకున్నారని వివరించారు. తాను పుట్టిన కొండారెడ్డిపల్లి నుంచి బయటికి వచ్చి చదువుకోవడంతో ఇంతగా ఎదిగాను.. నా అంతటి నాలెడ్జ్ ఉన్న ఎందరో నా వయసు వారు కొండారెడ్డిపల్లి లోనే ఉండడంతో వారు ఎదగలేకపోయారని.. అలాగే అక్కడే ఉండిపోయారని సీఎం తన అనుభవాన్ని పంచుకున్న విషయాన్ని భట్టి వివరించారు. మార్పుకు విద్య కారణమని మేమిద్దరం ఆలోచించి మంత్రి మండలి లో చర్చించి.. రూపొందించిన డిజైన్లను ఖరారు చేసినట్టు వివరించారు రాష్ట్రం ప్రగతి శీలంగా ఉండాలనుకునేవారు, రాష్ట్రంలో సమూలంగా మార్పులు కోరుకునేవారు మాతో కలిసి రావాలి మన బడులు ప్రపంచంతో పోటీపడేలా తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నాకు ఓటు వేసి.. గెలిపించి పంపడం ద్వారా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఆలోచనలు చేయగలుగుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగలుగుతున్నాం.. ఈ మంచి పనుల్లో మధిర నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి వాటా ఉంటుందని తెలిపారు.

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ..ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు బలంగా విశ్వసిస్తారు. దీనికి నిదర్శనమే శుక్రవారం మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పైకి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి అరుదైన గౌరవం ఇచ్చారు. సిపిఐ పార్టీ నుంచి జితేందర్ రెడ్డి, సిపిఎం పార్టీ నుంచి పొన్నం వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ముత్తారం వెంకటి లను వేదిక పైకి ఆహ్వానించడమే కాకుండా వారితో మాట్లాడించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో వారు వ్యవహరించే హుందాతనం, గొప్పతనం గురించి సభలో మాట్లాడుకోవడం విశేషంగా వినిపించింది. ప్రజా స్వామ్య విలువలకు వారిచ్చే గౌరవం గురించి అంతా చర్చించుకున్నారు .. ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### సమీకృత గురుకులాల రూపకల్పనలో భట్టి కీలక పాత్ర: ఎంపీ రఘురాం రెడ్డి

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి విద్యా బుద్ధులు నేర్పించేందుకు ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యా విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవబోతుందని చెప్పారు.

### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిందే డిప్యూటీ సీఎం భట్టి: ఎమ్మెల్యే రాందాస్ నాయక్

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు పేదల పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు ప్రభుత్వ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు చేసిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం కానుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పేదలకు ఈ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్యను అందించి ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే విప్లవాత్మకమైన మార్పుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం నాంది పలికిందన్నారు.

## పండగ పూట వృద్ధురాలి ఆకలి తీర్చిన బూడిద గణేష్

### మంథని పట్టణంలో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి: బూడిద గణేష్... బాబు రవి....



పెద్దపల్లి, మంథని:(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ఆకలితో అలమటిస్తూ సంచరిస్తున్న వృద్ధురాలికి వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ భోజనం అందించి వృద్ధురాలి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఎందరో వృద్ధులు బుక్కెడు బువ్వ కోసం జన్మనిచ్చిన కుమారుల నుండి ఆదరణ నోచుకోలేక కోర్టు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ చివరి మజిలీ దశలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కుటుంబ సభ్యుల ఆదరణకు నోచుకోలేని వృద్ధ దంపతులను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని అక్కున చేర్చుకోవాలని ఇలాంటి వృద్ధుల కోసం మంథని నియోజకవర్గంలో వృద్ధాశ్రమం ఏర్పాటుచేసి వారి సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి ఉన్నారు.

## క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొచ్చర్ల జోసెఫ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): క్రైస్తవ హక్కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శిగా కొత్తగూడెం పట్టణానికి చెందిన కొచ్చర్ల జోసెఫ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో శుక్రవారం జరిగిన సమితి జిల్లా సమితి సమావేశంలో జోసెఫ్ ను ఎన్నుకున్నారు. నియామకపత్రాన్ని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ డాక్టర్ జున్ను జెర్మియా చేతులమీదుగా జోసెఫ్ అందుకున్నారు. ఈ సందర్భంగా జోసెఫ్ మాట్లాడుతూ క్రైస్తవ కుటుంబాలు, ఫాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తానని, సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు పేద క్రైస్తవ కుటుంబాలు అందించాలని కోరారు. క్రైస్తవులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో సమితి జాతీయ ఉపాధ్యక్షులు ఎం.లివింగ్ వాటర్, వుమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఫాస్టర్ తాటిపర్తి ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి సతీమణి మల్లు నందిని ప్రత్యేక పూజలు



ఖమ్మం(**నేటి శుభోదయ**): శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ కవిరాజు నగర్ రోడ్ గ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య 11వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమెరా సుగుణ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి నాయకులు వాసు తేజ పద్మ మల్లేశ్వరి స్వర్ణ వసంత కవిత కాకరకాయల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## గీతకార్మికులు రక్షణకోసమే 'కాటమయ్య రక్షణ కిట్లు'

**రద్దు చేసిన సొసైటీలను పునరుద్ధరించాలి**

**వనాల పెంపకానికి ప్రత్యామ్నాయ స్థలాలు కెటించాలి**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**రూ.3.50లక్షల విలువచేసే కిట్లను గీతకార్మికులకు అందించిన ఎమ్మెల్యే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): విధినిర్వహణలో గీతకార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా రక్షణ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేస్తోందని, ప్రతి కార్మికుడు కిట్ల పంపిణీని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. నియోజకవర్గ పరిధిలోని 25 మంది శిక్షణపూర్తిచేసుకున్న లబ్దిదారులకు మంజూరైన 3.50లక్షల విలువచేసే కాటమయ్య కిట్లను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత సోసియేటీలను అప్పటి ప్రభుత్వం రద్దు చేసిందని, దీంతో కార్మికులకు ఎక్సయిజ్ శాఖా నుంచి గుర్తింపు కార్డు జారీ అయ్యే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల భీమా, పరిహారం, ఇతర సంక్షేమ పథకాలకు కార్మికులు అర్హత కోల్పోతున్నారన్నారు. తక్షణమే రద్దు చేసిన సొసైటీలను పునరుద్దరించాలని, సొసైటీలతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఎక్సయిజ్ శాఖకు సూచించారు. సింగరేణి ప్రాజెక్టులు, నీటి ప్రాజెక్టులతో చెట్లను కోల్పోతున్న కుటుంబాలకు, సోసియేటీలకు వనాల పెంపకానికి జీవో 560 ప్రకారం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కాటమయ్య రక్షణ కిట్లను గీత కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, బిసి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర, ఎక్సైజ్ సీఐ జయశ్రీ, గీతకార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, సాంబయ్య, నర్సింహారావు, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## పక్కా ప్రణాళికతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ : శ్రీ హర్ష...**

**సింగిల్ విండో ఛైర్మన్: కొత్త శ్రీనివాస్ లను ఆదేశించిన రాష్ట్ర మంత్రి: దుద్దిల్ల శ్రీధర్ బాబు....**

పెద్దపల్లి, మంథని (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని మండలం లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ వానాకాలం సీజన్ లో పక్కా ప్రణాళికతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ లను ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. మంథని మండలం అడవిసోమన్ పల్లిలో రూ.300కోట్లతో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ లకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆధ్వర్యంలో 37 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు వివరించారు. అలాగే రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగు నీటి వసతి, చలువ పందిర్లు, తగు సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టు, బార్ దాన్, హమాలీ సమస్యలు రాకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టామని తెలిపారు. కల్లాల్లో వరి ధాన్యంలో ఎలాంటి కోతలు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కేంద్రాల్లో అవసరమైన సెంటర్ ఇన్చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లు, ఇతర తాత్కాలిక సిబ్బందిని నియమించుకొని సెంటర్లను నిర్వహిస్తున్నామని, కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బందిని విధుల నుంచి తొలగించి రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. కేంద్రాల నిర్వహణ విషయంలో పూర్తి ముందు చూపుతో వ్యవహరిస్తున్నామని, త్వరితగతిన ధాన్యం డబ్బుల చెల్లింపు జరిగేలా తమ సంఘ సిబ్బందితో పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. కేంద్రాలకు అవసరమగు ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, మాశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు,ట్యాబ్స్, టార్పాలిన్లు తదితర పరికరాలను అందుబాటులో ఉంచుకున్నామని సింగిల్ విండో ఛైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కొండ శంకర్,సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# “ దుర్గాం దేవీం శరణ మహం ప్రపద్యే...“

## (నేటి శుభోదయ):



కృష్ణానదీ తీరంలోని విజయవాడలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై విచ్చేసి ఉన్న కనకదుర్గమాత స్వయంభువు.ఆష్టాదశ పీఠాల్లో కనకదుర్గ క్షేత్రం ఒకటి. ఈ ఆలయంలో శ్రీ చక్రం ఉంది. ఈ చక్రానికి ఆగస్యుల వారు తమ తాప ఫారాన్ని ధారపోశారని చెబుతారు. దుర్గామాత మొదట్లో రౌద్రరూపంలో ఉండేదని. అది శంకరులు విచ్చేసి శ్రీ చక్రంలోని రౌద్ర బీజాలు తొలగించిన తర్వాత దుర్గా మాత శాంతి మూర్తి తనను దర్శించే భక్తులు నెరవేరుస్తుందని చెబుతారు. కనకదుర్గ క్షేత్రామహత్యాన్ని తెలిపే పురాణగాథలు పరిశీలిద్దాం. మహిషాసుర సంహారం .....
పూర్వకాలంలో ధనువు పుత్రులేన రంభకరంభులచే వారు సంతానం కోసం ఈశ్వరుని గూర్చి తపస్సు చేశారు. కరంభుడు నీటిలోను. రంభుడు చెట్టు పైన కూర్చున్ని తపస్సు చేస్తుండగా ఇంద్రుడు ముసలి రూపంలో వచ్చి కరంభుని సహనించాడు, సోదరుని మృతికి విచారగ్రస్తుడైన

### రంభుడు తన తల నరుక్కొని పరమేశ్వరుడికి అర్పించడానికి

సమకట్టాడు.అప్పుడు శంకరుడు అతనికి ప్రత్యక్షమే వరం కోరుకోమన్నాడు. “పుత్రసంతతిలేని నాకు నువ్వే మూడు జన్మలు పుత్రునిగా జన్మించాలి. ఈ బిడ్డ ముల్లోకాలని జయించేవాడు. వేదవేదాంగవిదుడు, కామరూపుడు, దీర్ఘాయుష్మంతుడు కావాలి” అని



రంభుడు పరమేశ్వరుణ్ణి వరం కోరాడు. ఈశ్వరుడు అతనికి ఆ వరం ప్రసాదించాడు. రాక్షస స్వభావుడైన రంభుడు ఇంటికి తిరిగిపోతూ దారిలో ఒక మహిషిని చూసి దానితో బలాత్కారంగా మైధునం సాగించాడు. అప్పుడు రుద్రుడు తన అంశతో ఆ మహిషి గర్భంలో ప్రవేశించాడు. చూలు నిండాక మహిషాకారంతో బిడ్డ జన్మించాడు. అతడే మహిషాసురుడు. అతను మహాబలవంతుడై ఇంద్రుని జయించి స్వర్గాదిపత్యం పొంది ముల్లోకాలని గజగజలాడిస్తూ లోకకంటకుడయ్యాడు. ఒకసారి మహిషాసురుడు కాత్యాయన మహర్షి ఆశ్రయానికి వెళ్ళి అక్కడ స్త్రీ రూపం ధరించి మహర్షిశిష్యుని బాధిస్తూ వుండడంతో మహర్షి ఉగ్రుడై స్త్రీ చేతిలో నీకు మరణం సిద్ధిస్తుందని శపించాడు. అయినా ఆ అనురుడు తన దుష్టబుద్ధిని వీడక స్త్రీ సాదువుంగవులని, దేవతలని, ఋషులని బాధిస్తూనే వచ్చాడు. అప్పుడు దేవతలంతా కలిసి ఆదిశక్తిని ప్రార్థించారు. ఆ దేవి “ఉగ్రచండి” అనే పేరిట ఉద్భవించి మహిషాసురుణ్ణి సంహరించింది. మరో జన్మలో మళ్ళీ ఈ మహిషుడు రంభుడి పుత్రుడిగా పుట్టి తన దానవనైజంతో దేవతలని పీడిస్తూవుంటే, ఆ దేవతల ప్రార్థనపై ఆదిశక్తి “భద్రకాళీ” రూపంలో అవతరించి మహిషుని మట్టుపెట్టింది. మూడవ జన్మలో ఈ మహిషుడు ఘోరతపస్సు చేసి బ్రహ్మ వసువరాలు పొంది ఇష్టానువర్తిగా వ్యవహరిస్తూ లోకపీడితుడయ్యాడు. ఆ మహిషునికి ఒకరోజు మహాకాళి తనని ఒరిసిపట్టి తల నరికి రక్తపానం చేస్తున్నట్లు భయంకరమైన కలవచ్చింది. ఇందుకు కంపితుడై మహిషుడు భద్రకాళిని గూర్చి ఘోర తపస్సు చేశాడు అప్పుడుదేవి ప్రత్యక్షమైయ్యింది. ఇక తనకు జనన మరణాలు లేకుండా వరం ప్రసాదించమని, నీ చేతితో హతుడైన వాకు నీ యజ్ఞభాగార్హత కలగజేయ వలసిందని మహిషుడు కోరాడు. “మహిషా! నువ్వు రుద్రాంశ సంభువు. నాకు వాహనం కావడానికి బ్రహ్మ నిన్ను సృష్టించాడు. ఇక నువ్వునా వాహనంగా వుండి నేను నిలిచిన చోట పాదక్రాంత శరీరుడైన సన్నిధిని నిలిచివుంటావు” అని దేవి పలికింది. ఆ తర్వాత మహిషుడికి మళ్ళీ జగన్మాత మాయ కప్పడంతో మళ్ళీ ఆసుర చేష్టలకు పూనుకొని దేవతలని, మునులని పీడిస్తూ వుండడంతో దేవతల ప్రార్థనపై మరోశక్తి శ్రీకనకదుర్గమాత రూపం ధరించి సవరివారుడైన మహిషాసురుని సంహరించింది.

### శంభు నిశంభుల కథ

మహిషాసురుని వలె అతి క్రౌర్యంగా వ్యవహరించిన శంభు నిశంభులనే రాక్షులను దుర్గామాత వధించిన గాథ పురాణాల్లో చెప్పబడి వుంది. పూర్వం శంభునిశంభులనే రాక్షసులు ఇంద్రాది దేవతల్ని పదవీభ్రష్టుల్ని చేసి ముల్లోకాలకు అదివతులై దేవముని గణాల్ని బాధించసాగారు. అప్పుడు దేవతలంతా దేవిని ప్రార్థించారు. వారి మొర ఆలకించిన దేవి శరీరం నుంచి దివ్యతేజోరూప లావణ్యాలతో ఒక కన్య ఉద్భవించింది. శంభునిశంభుల సేవకులైన చాండాముండలు ఈ అపురూప లావణ్యవతి వృత్తాంత్తాన్ని తమ ప్రభువులకు తెలిపారు. తమలో ఒకరిని వరించనని ఆమె వద్దకు రాయబారం పంపారు శంభుని శంభులు. తనతో యుద్ధచేసి తనను జయించిన వానినిగాని, తనతో సమాన బలపరాక్రమశాలిని గాని తాను పెళ్ళి చేసుకుంటానని ఆ కన్య బదులు చెప్పింది. ఆ మాటలు విన్న శంభులు కోపోద్రిక్తులైన ఆ కన్యను పట్టిదెమ్మని తమ సేనాధిపతి ధూమ్రలోచనుడిని పంపారు. తనపై దండెత్తిన ధూమ్రలోచనుడిని, అతని సైన్యాన్ని దేవి సంహరించింది. ఆ రుధిరమంతా దేవి వాహనమైన సింహం త్రాగింది. ఈ వార్తవిన్న శంభునిశంభులు చతురంగ బలాలని సమకూర్చుకొని దేవిపై యుద్ధం ప్రారంభించారు. వారినిచూడగనే దేవి తన నుంచి మహాశక్తిని ప్రసరింపచేసి భ్రూమధ్య నుంచి ఖండం పాశం మొదలైన ఆయుధాలు సృష్టించి వాటిలో రాక్షస గణాన్ని శంకు శంభునిశంభులనిని మేషకాలంలో హతమార్చింది.

ఇంద్ర కీలాద్రి కథ... ఈ కనకదుర్గమాత ఇంద్రకీలాద్రిపై తిననివాసము ఏర్పాటు చేసుకుని భక్తుల కోరికలు ఈడేరుసోంది. కనకదుర్గమాత ఇంద్రకీలాద్రిపై వెలసి వుండడానికి ఒక కథ వుంది, దుర్గామాత ఆలయం వున్న కొండను ఇంత్రకీలాద్రి అంటారు. ఈ పర్వతాన్ని అధిష్టించివాడు ఇంద్ర కీలుడు అనే యక్షుడు. అతను పూర్వకాలంలో ప్రతిరోజు కృష్ణవేణి నదిలో స్నానంచేస్తూ వదికి ఉత్తరభాగంలో తపస్సు చేసుకుంటూ వుండేవారు అతని తపస్సు మెచ్చి పార్వతీపరమేశ్వరులు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నారు. పార్వతీ పరమేశ్వరులకు తాను ఆననం అయ్యే భాగ్యం ప్రసాదించాల్సిందిగా ఇంద్రకీలుడు వరం కోరాడు. అతని కోరిక తీర్పడానికి మహిషాసుర సంహారనంతరం కనకదుర్గామాత ఇంద్రకీల పర్వతం మీద ఆవిర్భవించింది.

ఇక్కడ దుర్గ ఎనిమిది బాహువుల్లో ఎనిమిది పొడుస్తూ కనిపిస్తుంది. ఆరి, శంఖ,కేత, శూల, పాశ, అంకాశ, మౌర్యి,శౌనకాలనేవి దుర్గాదేవి బాహువుల్లో ను ధరించే ఎనిమిదవ ఆయుధాలు ఈ దేవి మూర్తికి ఎడమ భాగంలో శ్రీ చక్రము స్థాపించబడి ఉంది.ఆ శ్రీ చక్రానికి ప్రక్కన గణపతి దేవధా మూర్తి ఉంది. ఆలయంలో జరిగే పూజలన్నీ శ్రీ చక్రానికి జరుగుతాయి అ దేవి మూర్తికి గల మకరతోరణం పై నవదుర్గాల విగ్రహాలు చెక్కబడి ఉన్నాయి. శ్రీ శైల. బ్రహ్మ చారిణి. చండీ. మాష్మాండ.స్కందమాత.కాత్యయని కాళరాత్రి.మణిగౌరి.అనేవి నవదుర్గల పేర్లు.

### దుర్గాసుర సంహారం

ఇలాగే దుర్గాసురుణ్ణిదేవి సంహరించిన కథ కూడా పురాణాల్లో పేర్కొనబడి వుంది. పూర్వం దుర్గాసురుడనే రాక్షసుడు బ్రహ్మను గూర్చి ఘోర తపస్సు చేసి అనేక వరాలు పొందాడు. ఆ వర గర్వంతో అతడు విర్రవీగుతూ ముల్లోకాలను గడగడలాడించసాగాడు. ఇంద్రాది దేవతలు అప్పుడు పరాశక్తికి మొరపెట్టుకోగా ఆ దేవి కరుణించి శతాక్షి రూపం ధరించి దుర్గాసురుణ్ణి సంహరించింది. ఆ దేవి హేమవర్ణ తేజస్సుతో వెలుగొందడం వల్ల హేమదుర్గే అని ఆమెను దేవతలు స్తుతించారు. దుర్గాదేవి దుర్గాసురుని సంహరించడం కోసం శివుని వద్ద నుంచి త్రిశూలం, విష్ణువు నుంచి చక్రం, యముని చేత కాలదండం, వరుణినిచేత వజ్రాయుధం, బ్రహ్మచేత అక్షమాల, సూర్యునిచేత కిరణాలు, శివుని చేత సింహ వాహనం పొందింది. స్కందపురాణం సహ్యాద్రి ఖండంలో ఈ దుర్గామాత విజయగాథలు పొందుపరబడివున్నాయి. శ్రీ మహాకాళి, మహాలక్ష్మి మహాసరస్వతి, బాలాత్రిపురసుందరి, లలితా త్రిపురసుందరి, రాజరాజేశ్వరి, చిచ్ఛక్తి రూపమైన కుండలినీ మహాశక్తియే శ్రీ కనకదుర్గాదేవి.

### అమ్మవారితెప్పోత్సవం

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామిదేవస్థానంలో శరన్నవరాత్రోత్సవాలు సంప్రదాయ సిద్ధంగా, అత్యంత వైభవంగా నిర్వహింబడుతున్నయి. రాష్ట్రంలో ని వివిధ జిల్లాల నుండి లక్షలాది భక్తుల అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. దర్శన సౌకర్యానికి ఏర్పాట్లు ఏమాత్రం అసౌకర్యం లేకుండా కల్పించారు, దూరప్రాంతాలనుండి వచ్చిన భక్తులకు, స్థానిక భక్తులకు దర్శన విషయంలో



ఏమాత్రం అలుపు లేకుండా ఆలయ సిబ్బంది కృషి చేస్తున్నారు.ఉత్సవాల తోమ్మిది రోజులు వివిధ రూపాలలో అమ్మవారికి అలంకారాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు, వెండిరథంపై అమ్మవారికి ప్రత్యేక ఊరేగింపు జరుపుతున్నట్లు తెలుస్తోంది . చివరిరోజు కృష్ణానదిలో అలంక రించిన హంసవాహనపై తెప్పోత్సవం జరుగుతుందని, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు





- పాతర్లరమేష్ సీనియర్ జర్నలిస్ట్.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి.

## కొమరం భీమ్ టోర్నమెంట్ ఎం.పీ.పీ. చేతుల మీదుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్...



వి.ఆర్. పురం,ప్రతినిధి( నేటి శుభోదయ) అక్టోబర్11:మండలంలోని జల్లివారి గూడెం గ్రామంలోని కొమరం భీమ్ టోర్నమెంట్ వాలీబాల్ టోర్నమెంట్ రెండు రోజులుగా పోటా,పోటీగా జరిగాయి. మొదటి బహుమతి 20,000/- వేలరూపాయలు కప్పు ఎం.పీ.పీ,కారం లక్ష్మి,చేతులమీదుగా ఎటపాక మండలం కొత్తూరు నారాయణపురం,టీంకి అందజేయడం జరిగింది. రెండవ బహుమతి



ఉపాధ్యాయుల బృందం పదిహేనువేల రూపాయలు కప్పు కుంజవారిగూడెం టీంకి ఇవ్వడం జరిగింది.మూడో బహుమతి సి.పి.ఎం,పార్టీ మండల కమిటీ పదివేల రూపాయలు రేగుతోట టీం కి ఇవ్వటం జరిగింది.ఎం.పీ.పీ,కారం లక్ష్మి, మాట్లాడుతూ. ప్రతీ ఒక్కరూ క్రీడలపై ఆశక్తి కలిగివుండాలని . గెలుపు ఓటమి సహజమేనని ఎవరు కూడా ఆధర్య పడవద్దని చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూచాలని యువత చెడు వ్యసనాలకు దూరంగాఉండాలని కోరారు.యువత భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఆటలపై చదువులపై దృష్టి సాధించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఎం,పార్టీ,మండల కార్యదర్శి సోయం చిన్నబా స్థానిక సర్పంచ్ సవలం మారయ్య, ఉపాధ్యాయుల టీం నుండి భీమయ్య నాలుగు మండలాల టీములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శిలువ ప్రతిష్ట వార్షికోత్సవం లో మదర్ సర్వీస్ సొసైటీ అన్నదానం






రెడ్డిగూడెం(నేటి శుభోదయ): ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండల పరిధిలోని జగ్గవరపుగుట్ట, రూపాంతరపు కొండపై రెడ్డిగూడెం చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి.ఎస్.ఐ) ఆధ్వర్యంలో 18వ శిలువ ప్రతిష్ట వార్షికోత్సవం ఆరాధన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ప్రముఖ జర్నలిస్టు డా.మల్లాది ప్రసాదరావు మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ మంజీర గళం రిపోర్టర్ చింతిరాల అశోక్, మల్లాది వంశీ టైమ్స్ పత్రిక రిపోర్టర్ ఆధ్వర్యంలో పజ్జురి సతీష్ సహకారంతో క్రైస్తవ యాత్రికులకు అన్నదానం (వెజ్ బిర్యానీ) చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డా.మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మికత, పవిత్ర కార్యక్రమంలో భక్తులకు అన్నదానం







చేయటం పూర్వజన్మ సుకృతం ఇంకా భావిస్తున్నాను అని ఆయన అన్నారు. రెవ జి.విశ్వనాథ్ ఆధ్వర్యంలో క్రైస్తవ భక్తులు ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా యాత్రికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మదర్ సర్వీస్ సొసైటీ కమిటీ పాస్టర్ రెవ. జి విశ్వనాథ్ ను ఘనంగా సన్మానించారు. పాస్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఆయన ప్రశంసించారు.

## మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేటి శుభోదయ): మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికై కృషి చేస్తామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మిషన్ భగీరథకు నూతనంగా ఏర్పడిన ఐ ఎన్ టి యు సి కార్మిక విభాగం కార్మికులు శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి వెళ్లి తమ సమస్యలు ఏకరువుపెట్టారు. అనంతరం కొత్వాల ను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కంపెనీలు కార్మికులకు సకాలంలో జీతాలు అందించాలని, పి ఎఫ్, ఈఎస్ఐ లు కట్టేల చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు. వారికి ఉద్యోగ భద్రత కలిగేలా కంపెనీలు సహకరించాలని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారికి తగు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మిషన్ భగీరథ ఐఎన్టియుసి విభాగం జిల్లా అధ్యక్షులు పి. సుమన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. చంద్రశేఖర్, పాండురంగారావు, ప్రభాకర్, అనిల్ కుమార్, %ాఖ% అక్బర్, సాయి ప్రసాద్, శాంతన్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, యర్రంశెట్టి మధు, పైడిపల్లి మహేష్, శాంతివర్ధన్, దానిమేలు, నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి టూరిజం బోట్లు పునః ప్రారంభం

### వాళ్ళ రంగారెడ్డి-మాధిరెడ్డి సత్తిబాబు



వి.ఆర్.పురం,ప్రతినిధి(నేటి శుభోదయ): గత మూడు నెలలుగా నిలిచిపోయిన పాపికొండలుబోట్లు టూరిజం పునః ప్రారంభం అయిందని టూరిజం యూనియన్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి,మాధిరెడ్డి సత్తిబాబు, తెలియజేశారు.శుక్రవారం రేఖపల్లి, బోట్స్ టూరిజం కార్యాలయం నందు మీడియాసమావేశం ఏర్పాటు చేశారు.సమావేశంలో పాపికొండల టూరిజం కమిటీ సభ్యులు మాదిరెడ్డి సత్తిబాబు,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ పర్యటక రంగంలో పాపికొండలు అత్యంత ఆహ్లాదకరమైన అనుభూతినిఇచ్చే ఒకవిహారయాత్రానిఆయన స్పష్టం చేశారు.నాలుగు నెలలుగా ఆగిపోయిన టూరిజం,నేటినుండి ప్రారంభమవ్వటం సంతోషంగా ఉందనివారన్నారు.మొత్తం 21 బోట్లు ఉన్నాయని,అందులో 9 బోట్లకు పర్యాటకానమతులు వచ్చాయని,మిగిలినవాటికికూడా కొద్దిరోజుల్లో అనుమతులు వస్తాయని వారు తెలిపారు.రేపటి నుంచి పర్యాటకులు ఆన్లైన్ ద్వారా లేదా ఏజెంట్ల ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకుని పాపికొండలు పర్యటించవచ్చునని అన్నారు. యూనియన్ సభ్యులు పర్యాటకుల కోసం సర్వంసిద్ధం చేశారని నాణ్యమైన సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.మంచిమెనుతో పాటు సకల సౌకర్యాలు,ఆశించిన స్థాయిలో ఉంటాయనియన్నారు. రేపటినుండి మయూరి,రామ రెండు బోర్డులు ద్వారా ప్రారంభమవుతుందని,ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,చింతూరు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి (ఐ.ఏ.ఎస్)అపూర్వ భరత్,చింతురు ఏఎస్పీ, విచ్చేస్తున్నారని వారిద్వారా ప్రారంభ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పాపికొండల బోట్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యలయము నందు "ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (నేటి శుభోదయ): సింగరేణి సంస్థ యొక్క స్థితి గతులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి మరియు వివిధ రంగాల్లో విస్తరణ అంశాలు భవిష్యత్ ప్రణాళికలు వంటివి ప్రతి ఒక్క ఉద్యోగి కి అవగాహన కల్పించాలనే ఉద్దేశం తో తెలంగాణ రాష్ట్ర గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సింగరేణి అన్నీ ఏరియాలలో ఉద్యోగులకు "ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర" పై అవగాహన కల్పించే కార్యక్రమంలో





భాగముగా శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అవగాహన కార్యక్రమం అనంతరం విందు బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి , కొత్తగూడెం నియోజక వర్గ ఎంఎల్ఏ కూనమ్ నేని సాంబశివ రావు సింగరేణి డైరక్టర్ (ఈఅండ్ఎం) (ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పిఅండ్ పి) పా జి వేంకటేశ్వర రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముందుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రూ రేవంత్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క మరియు సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ సందేశాన్ని దృశ్య రూపంలో ఉద్యోగులందరికి ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గ ఎంపి రామసహాయం రఘురామి రెడ్డి సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగులు మరియు అధికారులతో ముఖా ముఖి మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనమ్ నేని సాంబశివ రావు మాట్లాడుతూ దక్షిణ భారత దేశం కి వెలుగులు కురిపించిన సంస్థ గా సింగరేణి కి 100 సంవత్సరాలకు పైగా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అలాంటి సింగరేణి సంస్థ భవిష్యత్తులో కూడా అదే విధముగా లో ఎక్కువ మంది కార్మికులు ఉండేలా సంస్థ ని అభివృద్ధి పథం లో నడిపించాలని, ఉపరితల గనుల వలె భూగర్భ గనులను కూడా లాభాలలోకి తీసుకురావటానికి ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని,సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిషతుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని అన్నారు. ఈ సందర్భముగా డైరక్టర్(పిఅండ్ పి) పా జి వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థ ఈ పోటీ ప్రపంచం లో నిలదొక్కు కోవాలంటే సింగరేణి సంస్థ తీసుకొనవలసిన భవిష్యత్ ప్రణాళికలు, సవాళ్ళు, ఉద్యోగుల బాధ్యత మరియు తీసుకొనవల్సిన చర్యలు దీనిపై ఉద్యోగులు పోషించవలసిన పాత్ర పై ప్రతీ ఒక్క ఉద్యోగికి అవగాహన కల్పించాలనేదే ఈ"ఉజ్వల సింగరేణి %-% ఉద్యోగుల పాత్ర" అవగాహన కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని, ప్రైవేట్ సెక్టార్ కంపనీలతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని కోరారు. ముఖ్యముగా భూ గర్భ గనులలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని తద్వారా ఉపరితల గనుల వలె భూ గర్భ గనులను కూడా లాభాల బాటలో కి తీసుకురావచ్చని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి పై మాత్రమే ఆధారపడినది అని సంస్థ భవిష్యత్తులో కూడా మనుగడ సాధించాలంటే మనమందరం సమిష్టి కృషితో , నిబద్దతతో పని చేయాలని, రాబోయే రోజులలో ఈ ఉజ్వల సింగరేణి సంస్థ కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలని, , కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని, ఉత్పత్తి వ్యయం తగ్గింపు, 2023-24 సంవత్సరం లో కంపనీ సాదించిన కంపనీ లక్ష్యం, 2024-25 ఆర్థిక సంవత్సరం లో కంపనీ లక్ష్యాలుసె,ప్టెంబర్ నెల వరకు సాదించిన ఉత్పత్తి లక్ష్యం, ఉద్యోగుల హాజరు శాతం పెంచటం, ఓబి ఉత్పత్తి పెంచటం, భూగర్భ మరియు ఉపరితల గనులలో యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించటం, సింగరేణి సంస్థలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపనీ భవిష్యత్ ప్రణాళికలు మరియు ముందున్న సవాళ్ళు మరియు కంపనీ లక్ష్యాలు సాదించటానికి ఉద్యోగులు చేయవలసిన విధుల గురించి దృశ్య రూపంలో వివరించారు. అనంతరం అందరికీ విందు బోజనాలను ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమం లో ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) -జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, అడ్వైసర్ డి.శేషయ్య, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, జిఎం(డబల్యూఎస్-ఈఎం) ఫిట్జరాల్డ్జేసురత్నం,జిఎం(పర్చేస్)ఎం.సుబ్బారావు, జిఎం(ఎఫ్,ఏ)ఎం. సుబ్బారావు, జిఎం(పర్సనల్) ఐఆర్ ,పిఎం కవితా నాయుడు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(పర్సనల్) వెల్ఫర్ ,ఆర్సి సామ్యూల్ సుధాకర్, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు లో ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

### అక్కా చెల్లెలను సన్మానించి అభినందించిన రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు



ఖమ్మం (నేటి శుభోదయ): డీఎస్సీ లో ఉద్యోగం పొందిన జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మండవ హరికృష్ణ కుమార్తె ప్రియాంక, అలాగే కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన రెండవ కుమార్తే ఉదయశ్రీ లను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి, అభినందించారు. డీఎస్సీ లో 11వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మండవ ప్రియాంక గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందించారు. కాగా శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయం కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రియాంక, కొత్తగూడెం లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆమె సోదరి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రిని కలిసి మాట్లాడారు. తండ్రి మండవ హరికృష్ణ ఫారెస్ట్ లో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కుమార్తె ప్రియాంక డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్ట్ కు ఎంపికైయ్యారు. ఆమె సోదరి కానిస్టేబుల్ గా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారిని అభినందించారు. స్వీట్ నోట్లో పెట్టి, శాలువాలు కప్పి ఇంట్లో ముగ్గురు ఉద్యోగం పొందడం సంతోషకరమని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, చిలకబత్తిని రామారావు, గోపి సింహాద్రి తదితరులు హాజరైయ్యారు.

## దివ్వెల మాధురిపై కేసు నమోదు చేసిన తిరుమల పోలీసులు..



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): తిరుమలలో రీల్స్ చేయడంపై ఫిర్యాదు చేసిన విజిలెన్స్ అధికారులు..దువ్వాడ శ్రీనివాస్ తో కలిసి ఆయలం ముందు రీల్స్ చేసిన మాధురి.. దివ్వెల మాధురిపై కేసు నమోదు చేసిన తిరుమల పోలీసులు.. దివ్వెల మాధురిపై 3 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు..**

## ఏపీలో పీపీపీ పద్దతిలో రోడ్ల నిర్మాణంపై


### కూటమి ప్రభుత్వం ఫోకస్..



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ట్రిపుల్-పి పద్దతిలో రోడ్ల నిర్మాణం చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు. ఇప్పటికే కొన్ని రోడ్లను గుర్తించిన ర్ - బి అధికారులు.. రోడ్లపై ట్రిపుల్-పి పాలసీ రూపొందించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు.. ర్ - బి , ఫైనాన్స్, విభాగాల్లో ఇంజనీర్లు, నిపుణులతో ఐదుగురు సభ్యుల కమిటీ..

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు...

### రాష్ట్ర మంత్రి : డి. శ్రీధర్ బాబు... - పెద్దపల్లి ఏంపి : జి. వంశీ కృష్ణ...



పెద్దపల్లి, మంథని(నేటి శుభోదయ): మంథని పట్టణం గాంధీ చౌక్ లో శ్రీ భజరంగ్ దల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారిని శుక్రవారం రోజున దర్శించుకోనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐటీ, పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ అనంతరం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయ దశమి దసరా దేవి నవరాత్రులు.పునస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ నియోజవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, రాష్ట్ర పజలందరిమీద దుర్గామాత అశీసులు ఉండాలని కోరుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వొడ్నాల శ్రీనివాస్ . కొత్త శ్రీనివాసులు గుప్తా, బజరంగ్ దళ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో నేటి నుంచి రేషన్ కార్డ్ పై తక్కువ ధరకే వంట నూనెలు




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో శుక్రవారం నుంచి నెలాఖరు వరకు పామోలిన్ లీటరు (850గ్రాములు) రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ లీటరు (910గ్రాములు) ?124 చొప్పున విక్రయించనున్నట్లు పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక్కో రేషన్ కార్డ్ పై మూడు లీటర్ల పామోలిన్, ఒక లీటరు సన్ ఫ్లవర్ ఆయిల్ చొప్పున అందించనున్నట్లు తెలిపారు. వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ధరలు కాకుండా రాష్ట్రమంతా ఒకే ధరపై విక్రయించాలని రేషన్ షాప్ డీలర్లకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

## ఏపీలో 5,423 గ్రామాల్లో సెల్ సిగ్నల్ సమస్యకు చెల్లు!




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో మారుమూల గ్రామాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సెల్ సిగ్నల్స్ అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం కొత్త సెల్ టవర్లను అందుబాటులోకి తీసుకొస్తోంది.రాష్ట్రంలో 5,423మారుమూల ప్రాంతాలకు 4జీ నెట్వర్క్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం 2,271లొకేషన్లలో టవర్ల ఏర్పాటుకుఅవసరమైన స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్స్ (డీవోటీ) కు స్వాధీనం చేసింది.

## ఏపీలో ఈ నెల 17న రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో ఈనెల 17న వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని అధికారులను బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల నేతృత్వంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి వేడుకను అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు మంత్రి వివరించారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి సవిత తెలిపారు.

# ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు

### పోటీలను చూడటానికి అధిక సంఖ్యలో తరలివస్తున్న ప్రజలు
### మంత్రి నారా లోకేష్ సహకారంతో గత మూడు రోజులుగా పోటీలు
### రేపు మధ్యాహ్నం నుంచి సెమీ ఫైనాల్, ఫైనాల్ పోటీలు
### గెలుపొందిన పురుషులు, మహిళ జట్లకు వేరువేరుగా బహుమతులు



మంగళగిరి టౌన్(**నేటి శుభోదయ**): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో జరుగుతున్న మంగళగిరి కబడ్డీ లీగ్ పోటీలు మూడవ రోజు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మంగళగిరి బీఎండబ్ల్యూ షోరూమ్ పక్కన గల మైదానంలో శుక్రవారం ఉదయం



నుంచి లీగ్, నాకౌట్ పద్ధతిలో 5 జట్ల మధ్య పోటీలు నిర్వహించారు. పోటీలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాలు, మంగళగిరి పట్టణం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మూడవ రోజు జరిగిన పోటీలలో పురుషుల విభాగంలో ప్రకాశంపై తూర్పుగోదావరి జట్టు 22-58 స్కోర్‌తో విజయం సాధించింది. అనంతపురంపై గుంటూరు 18-57 స్కోర్‌తో గెలుపొందింది. మహిళ విభాగంలో గుంటూరుపై





విజయనగరం 23-49 స్కోర్‌తో విజయం సాధించింది. ప్రకాశంపై చిత్తూరు 17-42 స్కోర్‌తో విజయం సాధించగా, విశాఖపట్నంపై శ్రీకాకుళం 19- 24 స్కోర్‌తో గెలుపొందింది. శనివారం సెమీ ఫైనాల్, ఫైనాల్ పోటీలు జరగనున్నాయి. అనంతరం గెలుపొందిన విజేతలకు వేరువేరుగా బహుమతులు అందజేస్తారు. మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కబడ్డీ పోటీలకు ఈవెంట్ స్పాన్సర్‌గా మురళీకృష్ణ యార్లగడ్డ (మార్కోరోస్) వ్యవహరిస్తున్నారు. పోటీలలో గెలుపొందిన పురుషుల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను జవ్వాది కిరణ్ చంద్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను నందం అబద్దయ్య, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గద్దె శ్రీనివాస్, జంపాల సుబ్బారావు నగదు బహుమతులు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మహిళల జట్లకు ప్రథమ బహుమతి కింద లక్ష రూపాయలను ఆవల రవికిరణ్, ద్వితీయ బహుమతి కింద రూ 75 వేలను మంగళగిరి రోటరి క్లబ్ అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, తృతీయ బహుమతి కింద రూ. 50 వేలు నగదును గుదూరు వెంకట్రావు సహకారంతో అందజేయనున్నారు. పెద్ద ఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పోటీలను వీక్షించారు.

## ఏపీలో జలవనరుల శాఖకు రూ.284 కోట్లు విడుదల!




విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో జలవనరుల శాఖకు ఏపీ ప్రభుత్వం రూ.284కోట్లు విడుదల చేసింది. రాష్ట్రంలో అత్యవసరంగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల పనులకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఈ నిధులు విడుదల చేస్తున్నట్లు వెల్లడించింది. కాలువలు, ప్రాజెక్టుల గట్లు, గేట్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనుల కోసం ఈ నిధులను కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏపీకి తుఫాను ముప్పు.. మరో మూడు రోజులు వానలు




విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయు గుండంగా మారి ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని సమాచారం. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఏపీలో మద్యం షాపుల దరఖాస్తులకు నేడే ఆఖరు

**మొత్తం 3,396 మద్యం షాపులకు నిన్నటి వరకు 65,629 దరఖాస్తులు వచ్చాయి**

**నిన్న ఒక్క రోజే 7,920 దరఖాస్తులు**

**ఇప్పటివరకు ప్రభుత్వానికి ?1,312.58 కోట్ల రూపాయల ఆదాయం**



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ఏపీలో మద్యం షాపుల దరఖాస్తులకు శుక్రవారమే ఆఖరు. మద్యం దుకాణాల లైసెన్సుల కోసం గురువారం రాత్రి వరకూ 65,629 దరఖాస్తులు అందాయి. ఇందులో నిన్న ఒక్క రోజే 7,920 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వీటి ద్వారా ప్రభుత్వానికి రూ.1,312.58 కోట్ల ఆదాయం వచ్చింది. నేడు చివరి రోజు కావడంతో 20 వేలకు పైగా దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.


## షరతులతో కూడిన అనుమతులు

### తహాసిల్ధర్ ఎస్ సుబ్బారావు



వి.ఆర్.పురం (**నేటి శుభోదయ**): షరతులతో కూడిన అనుమతులు చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్,మంజూరు చేయడం జరిగిందని వరరామచంద్రాపురం,తహాసీల్దర్ ఎస్ సుబ్బారావు, మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.శు క్రవారం టూరిజం బొట్లు,యజమానులతో చింతూరు నందు సబ్ కలెక్టర్, మరియూ చింతూరు ఏ ఎస్పీ,సమావేశం నిర్వహించి బొట్లు నిర్వాహాణలో పాటించ వలసిన మార్గదర్శాలపై,పలురకాల సూచనలు చేశారని చెప్పారు.నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియపచ్చడమైనదని ఆయన అన్నారు.

## పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ కీలక కమాండర్ హతం



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇస్లామిక్ జిహాద్ టాప్ కమాండర్ మహమ్మద్ అబ్దుల్లా హతమయ్యారు. హమాస్‌కు అనుబంధ సంస్థగా ఇస్లామిక్ జిహాద్ కొనసాగుతుంది. శరణార్థుల శిబిరంపై తాము చేసిన దాడిలో అబ్దుల్లా చనిపోయాడని ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్‌పై జరిగిన పలు దాడుల్లో అబ్దుల్లా నిందితుడని ఇజ్రాయెల్ మిలటరీ అధికారులు పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన

### అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ సీ.ఎం రమేష్



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విజయానికి ప్రతీకగా జరుపుకొనే విజయదశమి పర్వదిననా తెలుగు ప్రజలందరికీ విజయాలు చేకూరాలి అని దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ గారు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం కడప జిల్లా ప్రొద్దుటూరు లో వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో దసరా ఉత్సవాలలో పాల్గొని సోదరులు సీ.ఎం సురేష్ నాయుడు వారితో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం సీ.ఎం రమేష్ వారు మాట్లాడుతూ విజయవాడగా మారిన విజయవాటికలో కొలువైన దుర్గమ్మ ఉత్సవాలు తెలుగు వారందరికీ వెలుగులుతో ప్రసాదిస్తున్నాయని అనకాపల్లిలో నూకాలమ్మ అమ్మవారి ఆలయం భక్తి పారవశ్యాలతో నవరాత్రుల సందర్భంగా కళకళలాడుతున్నాయి అని విజయనగరంలోని పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం ఉత్తరాంధ్ర ప్రాంతీయ సంప్రదాయాలకు అలవాలంగా విరాజిల్లుతున్నాయిన్నారు.లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు.ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ముఖ్యంగా అనకాపల్లి ఆడపడుచులకు ఆ కనక దుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని సీ.ఎం రమేష్ వారు ఆకాంక్షించారు.ప్రకృతి బీభత్సాలు, రోగ పీడల నుంచి ప్రజలను ఆ దుర్గా మాత కాపాడాలని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నాను అని ప్రజలందరికీ శుభాలు జరగాలని కోరుకుంటున్నాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న గంటా



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): విశాఖపట్నంజిల్లా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విజయవాడ కనక దుర్గమ్మను శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు. దసరా ఉత్సవాల్లో ఎంతో ప్రాశస్త్యం గల తొమ్మిదో రోజున అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. దసరా ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. గంటా వెంట సినీ నటుడు, నిర్మాత అశోక్ కుమార్ కూడా ఉన్నారు.

## విశాఖకు అంతర్జాతీయ గుర్తింపు

### టీసీఎస్ క్యాంపస్ తెచ్చిన లోకేష్ కు గంటా అభినందనలు



విశాఖపట్నం జిల్లా(**నేటి శుభోదయ**): అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నానికి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్న ఐటీ మంత్రి నారా లోకేష్ కు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. శుక్రవారం తాడేపల్లిలో లోకేష్ ను కలిసిన గంటా భీమిలి అభివృద్ధి గురించి చర్చించారు. టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 10 వేల ఉద్యోగాలు రావడానికి లోకేష్ చూపించిన చొరవను ఇక్కడి ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని గంటా పేర్కొన్నారు. ఐటీతో పాటు టూరిజం, ఫార్మా, విద్యా రంగాల అభివృద్ధికి ఉద్దేశించిన ప్రతిపాదనల గురించి ప్రస్తావించారు. సువిశాలమైన బీచ్ రోడ్ ను వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మంది స్థానికులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశాఖ గ్రోత్ ఇంజన్ లా ఉపకరిస్తుందన్నారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లై ఓవర్లు వంటి సమాంతర మౌలిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు అధిగమించేలా ప్రణాళికలు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని లోకేష్ దృష్టికి గంటా తీసుకువెళ్లారు. మెట్రో ఏర్పాటుతో విశాఖ పరిసరాలు శరవేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశముంటుందని, సాధ్యమైనంత త్వరగా ఆ ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడాలని కోరారు. ఆర్థిక రాజధాని విశాఖ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తరచూ వస్తుంటానని, మరిన్ని పరిశ్రమలు వచ్చేలా చూస్తానని లోకేష్ తెలిపారు. విశాఖను దేశంలోకి టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. వచ్చే నెల నుంచి ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని, ఎలాంటి కొరత లేకుండా చూస్తామని గంటాకు లోకేష్ హామీ ఇచ్చారు.

## ఎ.ఎల్.పి లో “ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర” కార్యక్రమం





పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): సింగరేణి సంస్థ స్థితిగతుల పట్ల ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులలో “ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర” అనే కార్యక్రమంతో పాటు, సామూహిక విందు ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా అడ్రియాల




లాంగ్ వాల్ గని ఆవరణ లో నిర్వహించినటువంటి సామూహిక విందులో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించినందుకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ ప్రణాళికలకు అనుగుణంగా ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకుంటూ, ముమ్ముందు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రతి ఉద్యోగి కృషి చేస్తూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగులందరికి దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగులందరికీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంస్థ యొక్క ఆర్థిక పరిస్థితులను, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజియం బి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, ఐఈడి డీజీఎం కె.చంద్రశేఖర్, మేనేజర్ కె.జనార్ధన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## షరతులతో కూడిన అనుమతులు

### తహాసిల్ధర్ ఎస్ సుబ్బారావు





వి.ఆర్.పురం(**నేటి శుభోదయ**): షరతులతో కూడిన అనుమతులు చింతూరు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్,మంజూరు చేయడం జరిగిందని వరరామచంద్రాపురం,తహాసీల్దర్ ఎస్ సుబ్బారావు, మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.శుక్రవారం టూరిజం బొట్లు,యజమానులతో చింతూరు నందు సబ్ కలెక్టర్, మరియూ చింతూరు ఏ ఎస్పీ,సమావేశం నిర్వహించి బొట్లు నిర్వాహాణలో పాటించ వలసిన మార్గదర్శాలపై,పలురకాల సూచనలు చేశారని చెప్పారు.నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియపర్చడమైంధన్నారు ఆయన అన్నారు.

## దమ్మపేట లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



దమ్మపేట (**నేటి శుభోదయ**): దమ్మపేట మండల కేంద్రం లో అర్బన్ కాలనీ, కొత్తపేట మోడలకాలనీ, బంజార కాలనీ గౌడ బజారు, మార్కెట్ యార్డ్ మల్లారం కాలనీ, కాపుల బజారు, లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటయి చిన్న పిల్లల నుంచీ పెద్ద వాళ్ళ వరుకు అందరు సంప్రదాయ దుస్తులు ధరించి బంతి, చామంతి, తంగేడు పువ్వులతో అలంకరించి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, సాంస్కృతిక ఆట పాట లతో అలరించారు.

## లీటర్ నీటిలో 3 లక్షల మైక్రో ప్లాస్టిక్ కణాలు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): ప్లాస్టిక్ బాటిల్ నీటిలోకి మైక్రో ప్లాస్టిక్‌లు, బీపీఏ (బిస్‌ఫెనాల్-ఏ) తదితర హానికర రసాయనాలు విడుదలవుతుంటాయి. ఒక లీటర్ వాటర్ బాటిల్‌లో లక్ష నుంచి మూడు లక్షల వరకు మైక్రో ప్లాస్టిక్ కణాలు ఉన్నట్లు తేలింది. ఇందులో 90 శాతం నానో ప్లాస్టిక్ కణాలే. ఇవి అత్యంత ప్రమాదకరమైనవి. పునరుత్పత్తి హార్మోన్లు, థైరాయిడ్ హార్మోన్లు, రోగ నిరోధక శక్తిపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని నివేదిక తెలిపింది. రక్తపోటు, గుండె, మధుమేహం, ఊబకాయంతో పాటు మానవ అవయవాలపై తీవ్ర ప్రభావం చూపిస్తాయట.

## కాంగ్రెస్ పార్టీ నాయకున్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఎనిమిదవ కాలనీలో హనుమాన్ నగర్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి అమ్మగారు ఇటీవల చనిపోయిన సందర్భంగా వారి ఇంటికి వచ్చి శుక్రవారం పరామర్శించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్ శంకర్ నాయక్ , వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, జక్కుల దామోదర్ , దుర్గా ప్రసాద్ ,చక్రపాణి ఆకుల రాజు రెడ్డి యాదగిరి తిరుపతి సారయ్య నాయక్ హరిహరన్ ,అప్సర్ ఇంకా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మిత్ర కళా సమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ఘనంగా ఉత్సవాలు



విశాఖపట్నం జిల్లా (**నేటి శుభోదయ**): పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు పి ఎమ్ జి గ్రౌడ్స్ వెంకన్నపాలెం లో గణేష్ మిత్ర కళా సమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ఘనంగా ఉత్సవాలు కమిటీ నిర్వహిస్తుంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు మరియు గీత సహా కులాల యాత, శెట్టి బలిజ, గౌడ, ఈడిగ ,గౌడ ,శ్రీసైన, సంక్షేమ సంఘం పారిశ్రామిక ప్రాంతం ( గాజువాక ) సీనియర్ వైస్ చైర్మన్ దుంగ దేవన్ రాజు పాల్గొని అమ్మవారి కి పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం అన్న సమారాధన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించారు, వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మాట్లాడుతూ... అందరూ



భవాని మాల ధరించి భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం శుభ సూచకం మరియు అన్ని




దానాల్లో కన్నా అన్నదానం మిన్న అన్నారు, తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ఆధ్యాత్మికమైన సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... తల్లి దీవెనలతో ఈ నవరాత్రి కార్యక్రమాలు ఈ గ్రామంలో నిర్వహించుకునే అవకాశం వచ్చినందుకు తల్లికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఇకపై సామ్ టాలీవుడ్ పై కూడా ఫోకస్ చేస్తారా.?
# రీఎంట్రీ ప్లాన్ చేస్తున్నారా.?

అసలు స్యామ్ ఏం ప్లాన్ చేస్తున్నారు.? ఈ భామ కోసం మన దర్శకులు మళ్లీ కథలు రాయొచ్చా.? ఇకపై రెగ్యులర్‌గా సమంతను టాలీవుడ్‌లో ఎక్స్‌పెక్ట్ చేయొచ్చా.? సమంతను టాలీవుడ్ దాదాపు మరిచిపోయింది.. అలాగే సమంత కూడా తెలుగు ఇండస్ట్రీని ఆల్‌మోస్ట్ దూరం పెట్టేసారు. ఈ రెండూ తెలియకుండానే జరిగిపోతున్నాయి. తాజాగా జిగ్రా ప్రీ రిలీజ్‌లో త్రివిక్రమ్ కూడా ఇదే మాట అన్నారు. అప్పుడప్పుడూ హైదరాబాద్ వస్తూ పోతుండండి.. మీరు రావట్లేదనే మేం కూడా కారెక్టర్స్ రాయట్లేదన్నారు గురూజీ. కొన్ని నెలలుగా ముంబైలోనే ఉంటున్నారు సమంత. అక్కడే బిజీ అయిపోయారు. వెబ్ సిరీస్‌లు, లు చేస్తూ పూర్తిగా తెలుగు ఇండస్ట్రీకి దూరం అయిపోయారు. ఇలాంటి సమయంలో జిగ్రా ప్రీ రిలీజ్ కోసం హైదరాబాద్ వచ్చారీమె. చాలా రోజుల తర్వాత స్యామ్ రావడంతో.. ఫ్యాన్స్ కూడా ఆమెను చూసి ఖుషీ అయిపోయారు. సమంత ప్రస్తుతం హిందీలోనే నటిస్తున్నారు.. కనీసం తమిళ లు కూడా చేయట్లేదు. ఇక తెలుగు లైతే దాదాపు మరిచిపోయారు. తాజాగా త్రివిక్రమ్ కామెంట్స్‌తో సమంత మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ చేస్తారా అనేది ఆసక్తికరమే. గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో అత్తారింటికి దారేది, సన్నాఫ్ సత్యమూర్తి, అ..ఆ లు వచ్చాయి. త్రివిక్రమ్ త్వరలోనే అల్లు అర్జున్‌తో ఓ పాన్ ఇండియన్ చేయబోతున్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తుంది. ఇందులో ఓ హీరోయిన్‌గా సమంతను తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇదే నిజమైతే స్యామ్‌కి ఇంతకంటే బెస్ట్ కమ్ బ్యాక్ ఉండదు. బన్నీతోనూ సన్నాఫ్ సత్యమూర్తితో పాటు పుష్పలో ఓ స్పెషల్ సాంగ్ చేసారు సమంత.





# స్విమ్ షూట్ లో పాండే బ్యూటీ ఘాటు ఫోజు!

అర్జున్ రెడ్డి - హిట్ తో తారాజువ్వలా దూసుకొచ్చిన షాలినీ పాండే జాడిప్పుడు టాలీవుడ్ లో ఎక్కడా కనిపించని సంగతి తెలిసిందే. నాలుగేళ్ల క్రితం - నిశబ్దం - సినిమాలో కనిపించింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడు పత్తా లేదు. బాలీవుడ్ లో అడపాదడపా సినిమాలు చేస్తోంది గానీ అక్కడా సరైన సక్సెస్ రాలేదు. ఇటీవలే రెండేళ్ల గ్యాప్ అనంతరం %-%మహా రాజ్%-% సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించింది లేదు. కొత్త అవకాశాల కోసం ఎదురు చూస్తోంది. కానీ స్టార్ కిడ్స్ వేవ్ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోతుంది. ఆ మధ్య షాలిని పాండే నటించాల్సిన సినిమా అన్యన్యా పాండే తన్నుకుపోయింది. ట్యాలెంట్ ఉన్నా? ఆ రకంగా కొన్ని అవకాశాలు కోల్పోతుందనే ప్రచారం ఉంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. సినిమాలతో సంబంధం లేకుండా ఇన్ స్టాలో మాత్రం హీటెక్కిస్తుంది. హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. డిజైనర్ దుస్తుల్లో నాకెవ్వరూ సాటి అంటూ పోటీ పడుతుంది. తాజాగా సొగసరి మరో హాట్ భంగిమతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా అమ్మడు స్విమ్ షూట్ సెల్ఫీ ఘాటు ఫోజుతో కిర్రెక్కిస్తుంది. అమ్మడు మునుపటి కంటే సన్నజాజిలా మారింది. రూప లావణ్యంలో చాలా మార్పులు తెచ్చింది. ఫేస్ టూ థైస్ లో ఎన్నో ఛెంజెస్ కనిపిస్తున్నాయి. టోన్డ్ బాడీ ఫోకస్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి అభిమానులు ఎవరిస్టైల్లో వారు కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక కెరీర్ పరంగా కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తుంది కానీ ఫలించడం లేదు.





# ఇదేం స్పీడ్ సామీ.! కంగువా పార్ట్ 1 అండ్ 2 కి మధ్యలో 3 సినిమాలా.?

**ఇదేం స్పీడ్ సామీ..!**

సూర్యను చూసిన తర్వాత అభిమానులు ఇదే అడుగుతున్నారిప్పుడు. ఓ వైపు కంగువా ఇంకా విడుదలే కాలేదు.. అప్పుడే మరో ను కూడా పూర్తి చేసారు ఈ హీరో. ఈయన జోరు చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. అయితే ఎంత వేగంగా లు చేస్తున్నా.. ఒక్క విషయంలో వెనకే ఉన్నారు సూర్య. సూర్య.. ప్రత్యేకంగా పరిచయాలు అక్కర్లేని పేరు. తమిళంతో పాటు తెలుగులోనూ అదిరిపోయే మార్కెట్ ఈయన సొంతం. ఇదేం స్పీడ్ సామీ..! సూర్యను చూసిన తర్వాత అభిమానులు ఇదే అడుగుతున్నారిప్పుడు. ఓ వైపు కంగువా ఇంకా విడుదలే కాలేదు.. అప్పుడే మరో ను కూడా పూర్తి చేసారు ఈ హీరో. ఈయన జోరు చూసి ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. అయితే ఎంత వేగంగా లు చేస్తున్నా.. ఒక్క విషయంలో వెనకే ఉన్నారు సూర్య. సూర్య.. ప్రత్యేకంగా పరిచయాలు అక్కర్లేని పేరు. తమిళంతో పాటు తెలుగులోనూ అదిరిపోయే మార్కెట్ ఈయన సొంతం. కాకపోతే ఆ మార్కెట్‌కు సరిపోయే లే ఈ మధ్య రావట్లేదంతే. సూర్య రేంజ్‌కు తగిన పడితే ఈ రోజుకు కూడా రెస్పాన్స్ ఎలా ఉంటుందో విక్రమ్ క్లైమాక్స్‌లో రోలెక్స్ కారెక్టర్‌ను చూస్తే చాలు. సూర్యకు సరైన హిట్ వచ్చి దశాబ్దం దాటేసింది. మధ్యలో ఆకాశమే నీ హద్దురా, జై భీమ్ లు అద్భుతాలు చేసినా.. అవి ఓటిటిలో వచ్చాయి. ప్రస్తుతం ఈయన ఫుల్ స్పీడ్ మీదున్నారు. ఒకేసారి మూడు నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నారు. కంగువా పార్ట్ 1 నవంబర్ 14న విడుదల కానుంది. దీని రిలీజ్‌కు ముందే కార్తిక్ సుబ్బరాజ్ ను పూర్తి చేసారు సూర్య. కంగువాపై తెలుగులోనూ భారీ అంచనాలున్నాయి. అలాగే కార్తిక్ సుబ్బరాజ్‌తో గ్యాంగ్ స్టర్ డ్రామా చేస్తున్నారు సూర్య. పూజా హెగ్డే ఇందులో హీరోయిన్. తాజాగా ఈ చిత్ర షూట్ పూర్తైంది. ఇందులో సూర్య లుక్ పుష్పలో అల్లు అర్జున్‌ను గుర్తు చేస్తుంది. దీని తర్వాత కమెడియన్ కమ్ డైరెక్టర్ %=జీ% బాలాజీతో ఓ చేయబోతున్నారు సూర్య. త్వరలోనే షూటింగ్ మొదలు కానుంది. ఓ పోస్ట్ ప్రొడక్షన్ నడుస్తుండగానే.. మరో పూర్తి చేస్తున్నారు సూర్య. కంగువా పార్ట్ 1, 2కి మధ్యలో మూడు లు చేస్తున్నారు సూర్య. కార్తిక్, బాలాజీ ప్రాజెక్ట్స్ తర్వాత సుధా కొంగర కూడా ఉంది. దీని తర్వాతే కంగువా 2 ఉండబోతుంది. మొత్తానికి ఫలితంతో సంబంధం లేకుండా.. వరస లు చేస్తున్నారు సూర్య

# ‘మా నాన్న సూపర్ హీరో’ మా నాన్న సూపర్ హీరో

‘ వ ా నాన్న సూపర్ హీరో’ మూవీ రివ్యూ

నటీనటులు: సుధీర్ బాబు-షాయాజి షిండే-సాయిచంద్-ఆర్ణ వోహ్రా-విష్ణు ఓయ్-రాజు సుందరం-హర్షవర్ధన్-దేవీ ప్రసాద్-శశాంక్ తదితరులు

సంగీతం: జై క్రిష్

ఛాయాగ్రహణం: సమీర్ కళ్యాణ్

నిర్మాత: సునీల్ బలుసు

రచన-దర్శకత్వం: అభిలాష్ రెడ్డి కంకర సినిమా సినిమాకూ వైవిధ్యం చూపిస్తూ సాగిపోయే యువ కథానాయకుడు సుధీర్ బాబు.. చివరగా ‘హరోంహర’ అనే యాక్షన్ మూవీతో ప్రేక్షకులను పలకరించాడు. ఇప్పుడతను ‘మా నాన్న సూపర్ హీరో’ అనే ఎమోషనల్ డ్రామాతో వచ్చాడు. దసరా కానుకగా విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: జానీ (సుధీర్ బాబు) చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకుంటాడు. తండ్రి అతణ్ని తన వెంట ఉంచుకోలేని స్థితిలో కొన్ని రోజుల పాటు అనాథాశ్రమంలో వదులుతాడు. అదే సమయంలో శ్రీనివాస్ (షాయాజి షిండే) జానీని దత్తత తీసుకుంటాడు. కానీ తన వ్యాపారంలో నష్టం రావడం.. భార్యను కోల్పోవడంతో దత్తత తెచ్చుకున్న కొడుకు అరిష్టం అని భావించి అతడి పట్ల అయిష్టత పెంచుకుంటాడు. కానీ తనను పెంచిన తండ్రి మీద అమితమైన ప్రేమ ఉన్న జానీ.. ఆయన ఎన్ని మాటలు అన్నా.. ఎన్ని తప్పులు చేసినా భరిస్తూ వస్తాడు. కానీ శ్రీనివాస్ ఓ పెద్ద సమస్యలో చిక్కుకోవడంతో ఆయన్ని కాపాడేందుకు కోటి రూపాయలు అవసరం అవుతాయి. ఆ డబ్బుల కోసం జానీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి నుంచి డబ్బులు కొట్టేయాలని అనుకుంటాడు. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు.. తనతో జానీకి ఉన్నసంబంధం ఏంటి.. తన దగ్గర అంత డబ్బెందుకు ఉంది.. జానీ అనుకున్న ప్రకారం ఆ డబ్బులు కొట్టేశాడా.. చివరికి ఏం జరిగింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెరమీదే సమాధానం తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: ప్రేమకథలు అనగానే అబ్బాయి-అమ్మాయి మధ్య కథలే అనుకుంటాం. కానీ వెండి తెర మీద దశాబ్దాల నుంచి ఆ కథలు చూపిస్తూనే ఉన్నారు. మనం చూస్తూనే ఉన్నాం. ఆ కథలను చెప్పే వాళ్లకు అందులో కొత్తదనం చూపించడం కష్టమైపోతోంది. చూస్తున్న ప్రేక్షకులకూ మొహం మొత్తేస్తోంది. అందుకేనేమో ఇప్పుడు ‘ప్రేమకథలు’ కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పిల్లల మీద తల్లిదండ్రుల ప్రేమను.. అలాగే తల్లిదండ్రుల మీద పిల్లల ప్రేమలనూ చూపించి ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఏడాది తెలుగు దర్శకుడే అయిన సందీప్ రెడ్డి వంగ హిందీలో ‘యానిమల్’ అంటూ ఓ తండ్రి మీద కొడుక్కి ఉన్న ప్రేమను హింసాకత్మక కోణంలో చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇప్పుడు అభిలాష్ కంకర అనే యువ దర్శకుడు తెలుగులోనే ‘మా నాన్న సూపర్ హీరో’ రూపంలో ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే హృద్యమైన ప్రేమకథను ఆవిష్కరించాడు. బుల్లితెరపై ‘లూజర్’ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల భావోద్వేగాలను తట్టి లేపిన అభిలాష్.. పెద్ద తెర మీద ఇంకా బాగా ఎమోషన్లను పండించి తొలి ఫీచర్ ఫిలింతోనే దర్శకుడిగా తనదైన ముద్ర వేశాడు. ఒకబ్బాయి-ఇద్దరమ్మాయిలు లేదా ఒకమ్మాయి-ఇద్దరబ్బాయిల మధ్య ముక్కోణపు ప్రేమకథలు చూస్తుంటాం కానీ.. ‘మా నాన్న సూపర్ హీరో’ ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే చిత్రమైన ముక్కోణపు ప్రేమకథ. చిన్నతనంలో అనుకోకుండా కొడుకును దూరం చేసుకుని మళ్లీ ఆ కొడుకును కలవాలని తహతహలాడే ఓ తండ్రి.. అనాథాశ్రమం నుంచి ఆ కుర్రాడిని తెచ్చుకుని ప్రేమగా పెంచి ఒక దశలో తనపై మనసు విరిగిపోయిన మరో తండ్రి.. పెంచిన తండ్రి తనను అసహ్యించుకున్నప్పటికీ తన మీద ప్రేమను చూపిస్తూ తన కన్నతండ్రి మీద అభిమానాన్ని కోల్పోయిన కొడుకు.. ఈ ముగ్గురి మధ్య నడిచే కథ ఇది. ఈ ముగ్గురిలో ఎవ్వరూ ఒకరి ప్రేమను ఒకరు పొందలేని స్థితిలో ఉంటారు. ఈ సంఘర్షణే ‘మా నాన్న సూపర్ హీరో’ కథను డ్రైవ్ చేస్తుంది. భావోద్వేగాలు పండడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నెగెటివ్ షేడ్స్ ఉంటేనే హీరోల పాత్రలు బాగా ప్రేక్షకులకు బాగా రుచిస్తున్న ఈ రోజుల్లో రాముడు మంచి బాలుడు తరహాలో హీరో పాత్రను తీర్చిదిద్ది.. దాంతో ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేయగలిగాడు దర్శకుడు అభిలాష్. ‘లూజర్’ తరహాలోనే తూకం తప్పకుండా.. మెలోడ్రామా ఎక్కువ కాకుండా భావోద్వేగాలు పండించగల నైపుణ్యాన్ని ‘మా నాన్న సూపర్ హీరో’లోనూ చూపిస్తూ ప్రేక్షకులను ఎంగేజ్ చేయగలిగాడతను. తనను పెంచిన తండ్రి తనను అసహ్యించుకుంటున్నా.. ఎన్ని త ప్పు లు చే స్తు న్నా.. అ న్నిం టి నీ భరిస్తూ.. తాను ఎన్నో అవస్థలు పడి తండ్రి సమస్యలు తీర్చే కొడుకు పాత్రతో ప్రేక్షకులు త్వరగా కనెక్ట్ అవుతారు. ఆ పాత్రలోని సిన్సియారిటీ త్వరగానే ప్రేక్షకులకు అర్థమవుతుంది. సుధీర్ బాబు పాత్రకు తగ్గట్లు నటిస్తూ ప్రేక్షకులు ఆ పాత్ర మీద ప్రేమ పెంచుకునేలా చేస్తాడు. ఇష్టపడి దత్తత తెచ్చుకున్న తండ్రి.. ఆ తర్వాత కొడుకుని అంతగా అసహ్యించుకోవడానికి చూపించిన కారణం కూడా బలంగానే కనిపిస్తుంది. పెంచిన తండ్రి కొడుకుల మధ్య ఈ సంఘర్షణ కథను ముందుకు నడిపిస్తుండగా.. అసలు తండ్రి లైన్లోకి వస్తాడు. ఆ తండ్రికి కొడుకెవరో.. కొడుక్కి ఆ తండ్రి ఎవరో తెలియకుండా వీళ్లిద్దరూ కలవడం.. జర్నీ చేయడం నేపథ్యంలో తర్వాతి కథ నడుస్తుంది. పెంచిన తండ్రిని కాపాడ్డానికి కన్న తండ్రి (అతనెవరో తెలియకుండానే)ని మోసం చేయడానికి సిద్ధ పడి.. ఆ వ్యక్తితో ప్రయాణం సాగించే క్రమంలో డ్రామా బాగా పండింది. కథ ఒక దశ వరకు ఆసక్తికరంగా నడిచాక.. మధ్యలో దర్శకుడు కొంచెం పక్కదారి పట్టించిన ఫీలింగ్ కలుగుతుంది. రాజు సుందరం పాత్ర ప్రవేశం.. ఆ తర్వాత వచ్చే పాట స్పీడ్ బ్రేకర్లలా మారాయి. ఇక్కడ కొంచెం డీవియేట్ అయినట్లు కనిపించే కథనం.. మళ్లీ కథ కేరళకు షిఫ్ట్ అయ్యాక గాడిన పడుతుంది. ప్రి క్లైమాక్స్ నుంచి చాలా ఎమోషనల్ గా నడిచే ‘మా నాన్న సూపర్ హీరో’ ప్రేక్షకులను భావోద్వేగాల్లో తడిసి ముద్దయ్యేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు కూడా గొప్పగా అనిపిస్తాయి. సన్నివేశాలతో పాటు.. డైలాగులు కూడా చాలా హృద్యంగా సాగడం.. సుధీర్ బాబు-సాయిచంద్ ఒకరితో ఒకరు పోటీ పడి నటించడంతో ‘మా నాన్న సూపర్ హీరో’ చివర్లో ప్రేక్షకులను కదిలించేస్తుంది. సంతోషకరమైన ముగింపుతోనే ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టిస్తుంది. చివరి అరగంటలో దర్శకుడు ఎమోషన్లను డీల్ చేసిన విధానానికి ప్రేక్షకులు ఫిదా అయిపోతారు. కళ్లలో తడితో.. గుండె నిండిన ఫీలింగ్ తో థియేటర్ నుంచి బయటికి వస్తారు. ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ ఎమోషనల్ మూవీస్ లో ‘మా నాన్న సూపర్ హీరో’ ఒకటి అనడంలో సందేహం లేదు. కొంచెం స్లో నరేషన్.. మధ్యలో ఓ పావు గంట బోరింగ్ అన్నది పక్కన పెడితే.. ‘మా నాన్న సూపర్ హీరో’లో ఎంచదగ్గ లోపాలు లేవు. ఎమోషనల్ చట్ ఉన్న స్లైస్ ఆఫ్ లైఫ్ డ్రామాలను ఇష్టపడే వారికి ఈ చిత్రం బాగా నచ్చుతుంది.

నటీనటులు: నటుడిగా కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సుధీర్ బాబు ‘కృష్ణమ్మ కలిపింది ఇద్దరినీ’ నుంచి భిన్నమైన ప్రయాణం చేస్తున్నాడు. ఆ సినిమాతో ఎమోషన్లను పండించడంలో నేర్పు సాధించిన అతను.. సినిమా సినిమాకూ మెరుగవుతున్నాడు. ‘సమ్మోహనం’తో పెర్ఫామెన్స్ పరంగా కెరీర్లో పీక్స్ అందుకున్న అతను.. మరోసారి ఆ స్థాయి స్టాండౌట్ పెర్ఫామెన్స్ ఇచ్చాడు. జానీ పాత్రలో అతను ప్రేక్షకులకు చాలా నచ్చేస్తాడు. చాన్నాళ్లు గుర్తుంటాడు. తప్పక తప్పు చేస్తున్నపుడు.. సంఘర్షణకు గురయ్యే సన్నివేశాల్లో తన నటన ప్రేక్షకులను కదిలించేస్తుంది. తన తర్వాత ఎక్కువ ఆకట్టుకునేది సాయిచంద్. సెకండ్ ఇన్నింగ్స్ లో ఆయన పాత్రలు చూస్తుంటే ఇంత మంచి నటుడిని తెలుగు తెర చాలా ఏళ్ల పాటు వాడుకోకుండా పక్కన పెట్టేసిందే అనిపిస్తుంది. ఆయన ఆహార్యం.. నటన ఈ తరహా జీవితంలో ఏదో కోల్పోయి వేదన అనుభవిస్తున్న పాత్రలకు బాగా సూటువుతున్నాయి. సాయిచంద్ నటిస్తున్న ఫీలింగే కలగదు. చాలా సహజంగా భావోద్వేగాలను పండించాడు. నమ్మిన వాడే తనను మోసం చేసినపుడు సాయిచంద్ నటన ప్రేక్షకులతో కన్నీళ్లు పెట్టించేస్తుంది. ఆ సీన్ ‘వేదం’లో




ఓ సన్నివేశాన్ని గుర్తుకు తెస్తుంది. ముందుగా విలన్.. ఆపై కామెడీ రోల్స్ చేస్తూ వచ్చిన షాయాజీ షిండే ఎమోషనల్ టచ్ ఉన్న సీరియస్ పాత్రలో కొంచెం కొత్తగా కనిపిస్తాడు. ఆయన నటన కూడా ఆకట్టుకుంటుంది. హీరో స్నేహితుడి పాత్రలో విష్ణు ఓయ్ ఓకే. శశాంక్.. రాజు సుందరం.. దేవిశ్రీ ప్రసాద్.. వారి వారి పాత్రల్లో బాగానే చేశారు.

సాంకేతిక వర్గం: జై క్రిష్ సినిమా కథకు.. నడతకు తగ్గట్లు టచింగ్ అనిపించే పాటలు.. బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. హీరో హీరోయిన్ల మధ్య వచ్చే పాట మామూలుగా అనిపించినా.. మిగతావి కథకు తగ్గట్లుగా హృద్యంగా సాగుతాయి. నేపథ్య సంగీతం కూడా మంచి ఫీల్ తో సాగుతుంది. సన్నివేశాల్లోని గాఢతను ఇంకా పెంచేలా స్కోర్ ఇచ్చాడు జై క్రిష్. సమీర్ కళ్యాణ్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. విజువల్స్ ప్లెజెంట్ ఫీలింగ్ ఇస్తాయి. నిర్మాణ విలువలు ఓకే. ఇలాంటి కథకు సపోర్ట్ చేయడం అభినందనీయం. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ అభిలాష్ కంకర తన తొలి ఫీచర్ ఫిలింతో బలమైన ముద్ర వేశాడు. ‘లూజర్’ తరహాలోనే అతను సినిమా కోసం కూడా ఎమోషనల్ టచ్ ఉన్న కథనే ఎంచుకున్నాడు. కానీ ఎక్కడా సెంటిమెంట్ ఓవర్ డోస్ కాకుండానే ప్రేక్షకులను చాలా చోట్ల కదిలించగలిగాడు. పాత్రలు.. వాటి మధ్య సంఘర్షణను.. కథలోని మలుపులను బాగా రాసుకుని.. తెర మీద సరిగ్గా భావోద్వేగాలు పండేలా చూసుకున్నాడు. రచయితగానే కాక దర్శకుడిగానూ అతడికి మంచి మార్కులు పడతాయి. చివరగా: మా నాన్న సూపర్ హీరో.. సూపర్ ఎమోషన్స్ రేటింగ్-3/5

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296